

# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 02 సంచిక: 02 హైదరాబాద్ మంగళవారం 24-06-2025 పేజీలు: 08

# డబ్బుల్లేవు..
# కొత్త పథకాలెట్టా?

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వ వర్గాల్లో చర్చ
ప్రస్తుత పథకాల అమలుకే నానా కష్టాలు..
రూపాయి రూపాయి పోగేయాల్సి వస్తున్న వైనం
కొత్త పథకాలు ఇప్పట్లో సాధ్యం
కానట్టే అంటున్న ఆర్థిక శాఖ వర్గాలు
నిధుల లేమితోనే రాజీవ్ యువ వికాసం నిలుపుదల?
పింఛన్ల పెంపులాంటి నిర్ణయాలకూ వెనుకంజ అందుకే..
ప్రతినెలా ఖజానాకు వచ్చే
రాబడిని మించి ఖర్చవుతున్న వైనం
రాబడి రూ. 16,473 కోట్లు.. ఖర్చు రూ. 17 వేల కోట్లకు పైనే..
భూముల అమ్మకాలు జరిగితేనే అదనపు ఆదాయం!
'నియోపొలిస్', హెచ్ఎండీఏ భూములపై సర్కారు ఆశలు
18 నెలల్లో రూ. 15వేల కోట్లు రాబట్టుకునే యోచన



3

# 15 లక్షలకో ఎస్జీటీ పోస్ట్!..

## డీఎస్సీ స్పోర్ట్స్ కోటా కొలువుల భర్తీలో భారీ స్కాం

అర్హతల్లేని వారికి ఉద్యోగాలు కట్టబెట్టిన వైనం
అభ్యంతరాలొచ్చినా ఆగమేఘాలపై నియామకం
రిక్రూట్‌మెంట్‌లో అడుగడుగునా ఉల్లంఘనలు
రీ వెరిఫికేషన్‌లో 25 మంది అనర్హుల గుర్తింపు
6 నెలలుగా నివేదికను తొక్కి పెట్టిన అధికారులు



2

# టీచర్లు తనిఖీలు చేస్తే.. పాఠాలు చెప్పేదెవరు?

కింది క్యాడర్‌తో పైక్యాడర్ బడుల్లో తనిఖీలా?
అధికారులు, గెజిటెడ్ హెచ్ఎంలు ఏంచేయాలి!
పాఠశాలల తనిఖీ ఉత్తర్వులపై ఆగ్రహజ్వాలలు
ఉత్తర్వులపై ఉపాధ్యాయ సంఘాల వ్యతిరేకత
టీచర్లలో పంచాయితీ పెట్టడమేనని మండిపాటు

**వివాదాస్పదంగా మారిన బడుల తనిఖీల ప్రక్రియ ఉత్తర్వులు**



**హైదరాబాద్ జూన్ 23(ప్రజాక్షేత్రం):**

సర్కారు బడుల్లో ఉపాధ్యాయులతో తనిఖీలు చేయించాలన్న పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు వివాదాస్పదమవుతున్నాయి. విద్యాశాఖ జారీచేసిన ఉత్తర్వులను మెజార్టీ ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. తనిఖీ మార్గదర్శకాలపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. సెకండరీ గ్రేడ్ టీచర్లు, స్కూల్ అసిస్టెంట్లతో బడుల్లో తనిఖీలు చేయించడమేమిటని ప్రశ్నిస్తున్నాయి. ఇవేం తనిఖీలు, ఇవేం ఉత్తర్వులంటూ విద్యాశాఖను నిలదీస్తున్నాయి. వివరాలోకి వెళ్తే రాష్ట్రంలోని సర్కారు బడుల్లో తనిఖీలకు పాఠశాల విద్యాశాఖ శనివారం ఉత్తర్వులను విడుదల చేసింది. ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లు తనిఖీలు చేయాలంటూ కొత్త మార్గదర్శకాలను పొందుపర్చింది. ఈ ఉత్తర్వులు, మార్గదర్శకాలను ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. మార్పులు చేయాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. ఇదే అంశంపై ఏకంగా ఓ ఉపాధ్యాయ సంఘం భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించే యోచనలో ఉన్నట్టు సమాచారం.

పాఠశాల విద్యాశాఖలో చాలాకాలంగా తనిఖీలు, ఇన్‌స్పెక్షన్ అన్న పదాలను వాడటమే లేదు. సపోర్టింగ్ - సూపర్ విజన్ అనే పదాన్ని ఎక్కువగా వాడుతున్నారు. తనిఖీల పేరుతో అధికారులు ఉపాధ్యాయులను భయపెడుతన్నారన్న ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయం మేరకు సపోర్టింగ్ సూపర్‌విజన్ అనే పదాలనే వినియోగంలోకి తీసుకొచ్చారు. తాజాగా విడుదల చేసిన ఉత్తర్వుల్లో ఇన్‌స్పెక్షన్ అన్న పదాన్ని వాడారు. కింది క్యాడర్ టీచర్లతో పైక్యాడర్ వాళ్లు పనిచేస్తున్న స్కూళ్లల్లో తనిఖీలు చేయడమేమిటన్న ప్రశ్నలు

మిగతా 2వ పేజీలో..

2047కి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ..

# ఇదీ మా 'విజన్'

తెలంగాణ రైజింగ్ పాలసీ డాక్యుమెంట్ రూపకల్పనకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం
డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆవిష్కరణ
మంత్రివర్గ భేటీ వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం, వాకిటి
కాళేశ్వరం కమిషన్‌కు అప్పటి కేబినెట్ భేటీల మినిట్స్ ఇవ్వాలని నిర్ణయం

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సుదీర్ఘ భేటీ



8

# ఆదాయం.. అధోముఖం..

**గాడితప్పిన తెలంగాణ రాష్ట్ర ఆదాయాలు**

2015–16లో 56 శాతానికిపైగా ఆదాయం
2024–25లో ఆరుశాతం లోపే రాబడులు
నాన్‌ట్యాక్స్ రెవెన్యూ పెంచడంలో విఫలం
నిధుల కొరతతో అల్లాడుతున్న పలు శాఖలు
మొత్తంగా తెలంగాణ ఆర్థిక వ్యవస్థ గందరగోళం
ఆదాయం పెంచాలని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ క్యాపిటల్ సబ్ కమిటీ భేటీలో భట్టి పిలుపు



2

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన జీహెచ్ఎంసీ ఏఈ మనీషా

హైదరాబాద్ జీహెచ్ఎంసీలో మరో అవినీతి చేప
గోల్నాక ఏఈ టి. మనీషా రూ.15,000
లంచం స్వీకరిస్తూ ఏసీబీకి చిక్కిన వైనం
కాంట్రాక్టర్ బిల్లుల
ప్రాసెసింగ్ కోసం ముడుపులు డిమాండ్
ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే 1064కు
ఫిర్యాదు చేయాలని ఏసీబీ సూచన
ఫిర్యాదుదారుల వివరాలు
గోప్యంగా ఉంచుతామని భరోసా



4

## పెండింగ్ బిల్లులివ్వకుంటే పనులెట్లవుతయ్?..

కోమటిరెడ్డికి ఆర్అండ్‌బీ అధికారులు షాక్
కోమటిరెడ్డి సమీక్షలో అధికారుల ప్రశ్న..
ఐదు కలెక్టరేట్లకు 100 కోట్ల బిల్లుల పెండింగ్
నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్న మంత్రి..
బిల్లులు చెల్లిస్తేనే పనులన్న అధికారులు



2

## కాంగ్రెస్ రైతు భరోసా సంబరాలపై హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు

రెండు సార్లు రైతు భరోసా
ఎగ్గొట్టినందుకు
సంబరాలు చేయాలా?
రూ. 15 వేలు ఇస్తానని చెప్పి రూ.
12 వేలు ఇస్తున్నందుకు
సంబరాలు చేయాలా..?



2

# ఆదాయం.. అధోముఖం..

## గాడితప్పిన తెలంగాణ రాష్ట్ర ఆదాయాలు

- 2015-16లో 56 శాతానికిపైగా ఆదాయం
- 2024-25లో ఆరుశాతం లోపే రాబడులు
- నాన్‌ట్యాక్స్ రెవెన్యూ పెంచడంలో విఫలం
- నిధుల కొరతతో అల్లాడుతున్న పలు శాఖలు
- మొత్తంగా తెలంగాణ ఆర్థిక వ్యవస్థ గందరగోళం
- ఆదాయం పెంచాలని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్
- క్యాపిటల్ సబ్ కమిటీ భేటీలో భట్టి పిలుపు

**హైదరాబాద్ జూన్ 23(ప్రజాక్షేత్రం):**

కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆదాయం దారుణంగా పడిపోయింది. ఆర్థిక వ్యవస్థ పూర్తిగా గాడితప్పింది. వచ్చే ఆదాయం, పోయే ఖర్చుకు ఎక్కడా పొంతన కుదరడం లేదు. ఆర్థిక ఇబ్బందులు రోజురోజుకూ తీవ్ర మవుతున్నాయి. నాన్‌ట్యాక్స్ రెవెన్యూ రాబడులను పెంచడంలో అధికార యంత్రాంగం విఫలమవుతున్నది. బడ్జెట్ కేటాయింపుల్లో తీవ్ర అసమానతలు కనిపిస్తున్నాయి. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ఆదాయం ఏటికేడు రాకెట్‌లా దూసుకెళ్లింది. 201516లో రాష్ట్ర సొంత రాబడుల (ఎస్‌వోఆర్) వృద్ధి 52.2 శాతం, రెవెన్యూ ఆదాయం 49.2 శాతం, మొత్తం రాబడులు 56.4 శాతం నమోదైంది. అదే రేవంత్‌రెడ్డి పాలనలో 202425 ఆర్థిక సంవత్సరంలో ఎస్‌వోఆర్ గ్రోత్ 2.2 శాతం, రెవెన్యూ ఆదాయం 2.5 శాతం, మొత్తం ఆదాయం 5.8 శాతం వద్దే ఆగిపోయింది.


ఆదాయం సృష్టించడంలో కేసీఆర్ పాలనకు, రేవంత్‌రెడ్డి పాలనకు పొంతన లేకుండా పోయింది. ఇదే విషయాన్ని ఆదివారం సచివాలయంలో నిర్వహించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ క్యాపిటల్ సబ్‌కమిటీ ప్రదర్శించిన తెలంగాణ 11 ఏండ్ల ఆదాయ గణాంకాలు వెల్లడించాయి. అందుకే ఆ సబ్ కమిటీ చైర్మన్, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార పన్నుయేతర ఆదాయం పెంచుకోవడంపై అధికారులు ప్రధానంగా దృష్టిపెట్టాలని ఆదేశించారు. అయితే, నాన్‌ట్యాక్స్ రెవెన్యూ పెంపుపై సీరియస్‌గా దృష్టి సారించాలని ఆదేశించినప్పటికీ, గత రెండేండ్లుగా గణనీయమైన పురోగతి కనిపించకపోవడం ఆందోళనకరం. రెవెన్యూ తీసుకొచ్చే శాఖలు, డిపార్ట్‌మెంట్లు ప్రభుత్వ ఆదేశాలను పాటించడంలో విఫలమవుతున్నాయనే విమర్శలు ఉన్నాయి.

**పడిపోతున్న నాన్-టాక్స్ రెవెన్యూ**

రాష్ట్రం ఆర్థికంగా బలోపేతం కావాలంటే నాన్‌ట్యాక్స్ రెవెన్యూ, కేంద్ర నిధుల సమీకరణ చాలా కీలకం. రాష్ట్ర ప్రభుత్వం తన సొంత వనరుల ద్వారా సేకరించే ఆదాయం ప్రధానం. వస్తుసేవల పన్నులో రాష్ట్ర వాటా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు, ఆస్తి పన్ను, వాహనాల పన్ను, ఎక్సైజ్ డ్యూటీ. నాన్‌ట్యాక్స్ రెవెన్యూ అంటే ప్రభుత్వ సేవల ద్వారా వచ్చే ఫీజులు (లైసెన్స్ ఫీజులు, పరీక్ష ఫీజులు, నీటి పారుదల ఫీజులు). ఈ రాబడులు రాష్ట్ర ఆర్థిక అవసరాలను తీర్చడానికి, అభివృద్ధి ప్రాజెక్టులు, పరిపాలనా ఖర్చులను భరించడానికి ఉపయోగపడతాయి. కానీ, సొంత రెవెన్యూ రాబడిలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైంది. అసంబద్ధ, అనాలోచిత నిర్ణయాలతో గడిచిన రెండేండ్లలో రాష్ట్ర సొంత రెవెన్యూ వృద్ధి రేటు గణనీయంగా తగ్గుముఖం పట్టింది. 202122లో 37.6 శాతం వృద్ధి నమోదైన సొంత రెవెన్యూ, 202324లో 7.2 శాతం, 202425లో కేవలం 2.2 శాతానికి పరిమితమైంది. మొత్తం రెవెన్యూ రసీదుల వృద్ధి కూడా 202223లో 13.8 శాతం ఉండగా, 202425లో 5.8 శాతానికే పరిమితమైంది. ఈ గణాంకాలు రాష్ట్ర ఆర్థిక స్థితిపై ఆందోళన కలిగిస్తున్నాయి.

**బడ్జెట్ అసమానతలు.. శాఖల మధ్య అంతరం**

రాష్ట్ర బడ్జెట్ కేటాయింపుల్లో తీవ్ర అసమానతలు కనిపిస్తున్నాయి. బడ్జెట్ గణాంకాలను బట్టి కొన్ని శాఖలకు అధిక నిధులు కేటాయిస్తుండగా, మరికొన్ని శాఖలు నిధుల కొరతతో అల్లాడుతున్నాయి. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టివిక్రమార్క సమావేశంలో స్వయంగా ఎత్తిచూపారు. అన్ని శాఖలకు, డిపార్ట్‌మెంట్లకు సమానంగా నిధులు పంచాలని, ఖర్చు అంతరాలను తగ్గించాలని అధికారులను ఆదేశించారు. అయినప్పటికీ, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే సూచనలు కనిపించడం లేదు. నిధుల కొరతతో పలు శాఖలు అల్లాడుతున్నాయి. నిధుల లేమి బడ్జెట్ కేటాయింపుల్లో అసమతౌల్యం, మొత్తంగా తెలంగాణ ఆర్థిక వ్యవస్థ గందరగోళం పరిస్థితిని తలపిస్తున్నట్టు ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా బడ్జెట్ ఖర్చు చేయాలని, ఖర్చులను రేషనలైజ్ చేయాలని సర్కారు సూచించినప్పటికీ, ఆచరణలో అమలవుతున్న దాఖలాలు కనిపించడం లేదని చెప్తున్నారు.



# 15 లక్షలకో ఎస్జీటీ పోస్ట్!..

## డీఎస్సీ స్పోర్ట్స్ కోటా కొలువుల భర్తీలో భారీ స్కాం

- అర్హతల్లేని వారికి ఉద్యోగాలు కట్టబెట్టిన వైనం
- అభ్యంతరాలొచ్చినా ఆగమేఘాలపై నియామకం
- రిక్రూట్‌మెంట్‌లో అడుగడుగునా ఉల్లంఘనలు
- రీ వెరిఫికేషన్‌లో 25 మంది అనర్హుల గుర్తింపు
- 6 నెలలుగా నివేదికను తొక్కిపెట్టిన అధికారులు

టీచర్ పోస్టుల భర్తీకి నిర్వహించిన డీఎస్సీ రిక్రూట్‌మెంట్‌లో జరిగిన భారీ కుంభకోణం ఒకటి వెలుగులోకి వచ్చింది. స్పోర్ట్స్ కోటా టీచర్ల భర్తీలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయి. సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టుల భర్తీలో అధికారులు నిబంధనలు ఉల్లంఘించారు. అర్హులను పక్కనపెట్టి అనర్హులకు ఉద్యోగాలు కట్టబెట్టారు. ఇలా ఒకరు కాదు ఇద్దరు కాదు, ఏకంగా 25మందికి ఉద్యోగాలిచ్చారు. మిగతా అభ్యర్థుల అభ్యంతరాలను పక్కనపెట్టి ఆగమేఘాల మీద అపాయింట్‌మెంట్ ఆర్డర్లు కూడా ఇచ్చేశారు. విషయం హైకోర్టుకు, లోకాయుక్తకు చేరడంతో ఇప్పుడు మింగలేక, కక్కలేక అన్నట్టుగా అధికారుల పరిస్థితి తయారైంది. ఈ నియామకాల కోసం కొందరు అధికారులు ఒక్కో అభ్యర్థి నుంచి రూ. 15 లక్షలు వసూలు చేసినట్టు అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. ఫిజికల్ వెరిఫికేషన్ చేయకుండా, దరఖాస్తు సమయంలో అభ్యర్థులు సమర్పించిన వివరాలను బట్టి ఉద్యోగాలివ్వడం ఇందులో మరో వింత.

**అసలేం జరిగిందంటే..**

టీచర్ పోస్టుల భర్తీలో తొలిసారిగా స్పోర్ట్స్ కోటాను అమలుచేశారు. ఇందులో 95 పోస్టులుండగా, దాదాపు 8 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఫలితాల అనంతరం 393 మంది అభ్యర్థులను అర్హులుగా తేల్చి, వారిలో నుంచి 32 మందికి ఉద్యోగాలిచ్చారు. మిగిలిన అరవైకి పైగా పోస్టులను ఓపెన్ కోటాకు మళ్లించి భర్తీ చేశారు. పోస్టుల భర్తీకోసం 2024 అక్టోబర్ మొదటి వారంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించారు. నవంబర్ 20, 21, 22 తేదీల్లో మరోసారి సర్టిఫికెట్లు పరిశీలించారు. కిందిస్థాయి అధికారులు (లో లెవల్ కమిటీ) సర్టిఫికెట్లను పరిశీలించడంతో 2025 జనవరి 3,4 తేదీల్లో హైలెవల్ కమిటీ సర్టిఫికెట్లను పరిశీలించింది. ఈ క్రమంలో 32 పోస్టుల్లో 25 మంది అనర్హులున్నట్టు తేల్చారు.

**కండ్లు మూసుకున్న అధికారులు**

హనుమకొండలో ఓ అభ్యర్థి 20 ఏండ్ల వయసులో జూనియర్ క్యాటగిరీలో పోటీలో పాల్గొన్నట్టు సర్టిఫికెట్ సమర్పిస్తే కండ్లు మూసుకుని ఉద్యోగమిచ్చారు. నిజానికి 16 ఏండ్ల లోపు వారినే జూనియర్ క్యాటగిరీకి అనుమతిస్తారు. నాగర్ కర్నూల్ జిల్లాలో మెరిట్ జాబితాలో ఉన్న 51వ ర్యాంక్ అభ్యర్థికి కాకుండా 88వ ర్యాంక్ అభ్యర్థికి ఉద్యోగమిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 15 పోస్టులను ఎక్కువ ర్యాంక్ ఉన్న వారితో కాకుండా తక్కువ ర్యాంక్ ఉన్న వారితో భర్తీచేశారు. జాతీయస్థాయి క్రీడాకారులు సర్టిఫికెట్లు సమర్పించినా సర్టిఫికెట్ నాన్ సబ్మిటెడ్ అని రిమార్క్స్ రాసి అనర్హులని పక్కనపెట్టేశారు.



**పక్కా ప్లాన్.. 15లక్షలకు బేరం!**

స్పోర్ట్స్ కోటా సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో అభ్యర్థులను నాలుగు క్యాటగిరీలుగా విభజించారు. ఫాం 2లో అంతర్ జిల్లా, ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొన్నవారికి ఉద్యోగాలిచ్చారు. ఈ వ్యవహారంలో అధికారులు రవీందర్, చంద్రారెడ్డి, బాలగోపాల్ ప్రమేయమున్నట్టు అభ్యర్థులు ఆరోపిస్తున్నారు.

**తప్పించుకునేందుకు నానాపాట్లు**

స్పోర్ట్స్ కోటా పోస్టుల భర్తీలో ఇప్పటివరకు మూడుసార్లు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించారు. రీ వెరిఫికేషన్ నివేదికను ఆరు నెలలుగా నివేదికను బయటపెట్టడంలేదు. అనర్హులను భర్తీ చేసినట్టు తేలడంతో స్పోర్ట్స్ అథారిటీ సమర్పించిన నివేదికను విద్యాశాఖ తిప్పి పంపింది. కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ మళ్లీ స్పోర్ట్స్ అథారిటీకే పంపించింది. విద్యాశాఖపై స్పోర్ట్స్ అథారిటీ నెపం వేస్తుండగా, విద్యాశాఖ అధికారులేమో ఆ నెపాన్ని స్పోర్ట్స్ అథారిటీ అధికారులపైకి నెడుతున్నారు.

**తప్పుచేశారన్న అడ్వకేట్ జనరల్**

టీచర్ పోస్టుల భర్తీపై విద్యాశాఖ అధికారులు అడ్వకేట్ జనరల్ అభిప్రాయం తీసుకోగా, భారీ తప్పిదం జరిగినట్టు ఏజీ తేల్చారు. స్పోర్ట్స్, ఎడ్యుకేషన్ శాఖలు రెండూ సీఎం రేవంత్‌రెడ్డి దగ్గరే ఉండటంతో పర్యవేక్షణ లేక, అధికారులే అన్నీ తామై వ్యవహరించి అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలున్నాయి. 2024 అక్టోబర్ నుంచి అనర్హులు దర్జాగా టీచర్ ఉద్యోగాలు చేస్తున్నారు. ఇదే అంశంపై కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. మరికొందరు లోకాయుక్తకు ఫిర్యాదుచేశారు. హైకోర్టు సైతం రీ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించింది. స్కామ్ బయటపడటంతో తనపై వేటు తప్పదన్న ఆలోచనతో ఓ అధికారి బదిలీకి ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది.

# పెండింగ్ బిల్లులివ్వకుంటే పనులెట్లవుతయ్?..

- కోమటిరెడ్డి సమీక్షలో అధికారుల ప్రశ్న.. ఐదు కలెక్టరేట్లకు 100 కోట్ల బిల్లుల పెండింగ్
- నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్న మంత్రి.. బిల్లులు చెల్లిస్తేనే పనులన్న అధికారులు



**హైదరాబాద్ జూన్ 23(ప్రజాక్షేత్రం):**

మంత్రి కోమటిరెడ్డికి ఆర్‌అండ్‌బీ అధికారులు షాక్ ఇచ్చారు. పెండింగ్ బిల్లులు చెల్లిస్తేనే పనులు ముందుకు సాగే అవకాశమున్నదని తేల్చిచెప్పారు. కాంట్రాక్టర్లకు ఏమీ సమాధానం చెప్పలేకపోతున్నామని స్పష్టంచేశారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదివారం సచివాలయంలో ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈఎన్సీ తిరుమల, చీఫ్ ఇంజినీర్లు మోహన్‌నాయక్, రాజేశ్వర్‌రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. అధికారులు జోక్యం చేసుకొని పెండింగ్ బిల్లుల అంశాన్ని మంత్రి కోమటిరెడ్డి దృష్టికి తెచ్చారు. దీంతో అవాక్కయిన మంత్రి కోమటిరెడ్డి.. సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమారతో మాట్లాడి పెండింగ్ బిల్లులు క్లియర్ చేయిస్తానని భరోసా ఇచ్చారు. కనీసం పనులు తుది దశకు చేరుకున్న వరంగల్, ములుగు జిల్లా కలెక్టరేట్లనైనా వెంటనే పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు.

**రూ. 100 కోట్ల బిల్లులు పెండింగ్**

పెండింగ్‌లో ఉన్న ఐదు కలెక్టరేట్లకు సంబంధించి కాంట్రాక్టర్లకు రూ. 100 కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్టు తెలిసింది. ఒక్కో కలెక్టరేట్‌ను రూ. 50 కోట్లకుపైగా అంచనాతో చేపట్టగా, ములుగు, వరంగల్ భవనాలకు బీఆర్ఎస్ హయాంలోనే పనులు చాలావరకు జరిగాయి. ఇవి తుదిదశకు చేరినప్పటికీ బిల్లుల పెండింగ్ కారణంగా కాంట్రాక్టర్లు ఫినిషింగ్ పనులు చేపట్టకుండా నిలిపివేశారు. ప్రభుత్వం పదేపదే నిధులు లేవని చెప్తుండడంతో బిల్లులు వస్తాయో, రావో అనే అనుమానంతో కాంట్రాక్టర్లు పనులు చేయడంలేదని అధికారవర్గాలు చెప్తున్నాయి.

**బీఆర్ఎస్ హయాంలోనే 25 కలెక్టరేట్ల నిర్మాణం పూర్తి**

కేసీఆర్ ప్రభుత్వం రూ. 1,500 కోట్ల వ్యయంతో 30 జిల్లాలకు కలెక్టరేట్ల నిర్మాణం చేపట్టగా 25 జిల్లాల భవనాలు బీఆర్ఎస్ హయాంలోనే పూర్తయ్యాయి. ఆదిలాబాద్, వరంగల్, ములుగు, నారాయణపేట, కరీంనగర్ తదితర జిల్లాల కలెక్టరేట్ భవనాలు వివిధ కారణాలతో మధ్యలో ఆగాయి. ఇంతలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోయాయని అధికారులు చెప్తున్నారు.

# టీచర్లు తనిఖీలు చేస్తే.. పాఠాలు చెప్పేదెవరు?

మొదటిపేజీ తరువాయి

ఉత్పన్నమవుతున్నాయి. పైస్థాయి అధికారి వస్తే మానిటరింగ్, ఇన్‌స్పెక్షన్ అనాలి కానీ, కింది స్థాయిలోని సెకండరీ గ్రేడ్ టీచర్లతో తనిఖీలు ఏమిటన్న అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

**మళ్లీ మార్గదర్శకాలేమిటి?**

ఇటీవలే ఫౌండేషన్ లిటరసీన్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్), లర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ అమలుకు మార్గదర్శకాలు ఇచ్చారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ స్థాయి నుంచి జేడీలు, డీఈవోలు, ఎంఈవోల వరకు అన్నిస్థాయిల్లో పర్యవేక్షణ చేయాలని ఆయా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మళ్లీ కొత్తగా తనిఖీలు, మార్గదర్శకాలు ఏమిటో, ఉపాధ్యాయులతో తనిఖీలు ఏమిటో అర్థంకావడంలేదని టీచర్లు అభిప్రాయపడుతున్నారు.

**గాడితప్పిన పర్యవేక్షణ**

రాష్ట్రంలో 523కు పైగా ఎంఈవో పోస్టుల్లో ఇన్‌చార్జులే ఉన్నారు. రెగ్యులర్ డిప్యూటీ ఈవోలు నలుగురే ఉన్నారు. డీఈవో పోస్టులు 10కి పైగా ఉండగా, కేవలం నలుగురు మాత్రమే రెగ్యులర్ డీఈవోలు పనిచేస్తున్నారు. పైగా రాష్ట్రంలో పర్యవేక్షణ అధికారుల పోస్టుల భర్తీ అటకెక్కింది. 2005 తర్వాత ప్రధానోపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించనేలేదు. దీంతో పర్యవేక్షణ గాడితప్పింది. కొత్త జిల్లాలు, మండలాల ప్రకారం ఎంఈవో, డీఈవో కొత్త పోస్టులను మంజూరు చేయలేదు. ఎంఈవో, డిప్యూటీ ఈవో, డీఈవో వంటి కీలక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదనపు బాధ్యతలు అప్పగించి చేతులు దులుపుకుంటున్నారు. విద్యాబోధనతో సంబంధంలేని బోధనేతర సిబ్బంది అయిన అసిస్టెంట్ డైరెక్టర్లకు డీఈవోలుగా అదనపు బాధ్యతలను అప్పగించారు. పోస్టుల భర్తీని పక్కనపెట్టి టీచర్ల వేలితో వారి కండ్లలోనే పొడుస్తున్నారని ఉపాధ్యాయ సంఘాల నేతలు మండిపడుతున్నారు. ఇది టీచర్ల మధ్య పంచాయితీకి దారితీస్తుందని అభిప్రాయపడుతున్నాయి.

**మార్గదర్శకాలను మార్చాల్సిందే: టీఎస్ జీహెచ్ఎంఏ**

పాఠశాలల పర్యవేక్షణ మార్గదర్శకాలను మార్చాలని తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ (టీఎస్‌జీహెచ్ఎంఏ) కోరింది. హెచ్ఎంలు పనిచేస్తున్న స్కూళ్లల్లో స్కూల్ అసిస్టెంట్లతో తనిఖీలు, పర్యవేక్షణ సమంజసం కాదని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజగంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్ గిరిధర్‌గౌడ్, కోశాధికారి తుకారాం అభిప్రాయపడ్డారు. కింది స్థాయి క్యాడర్ ఉద్యోగులతో పర్యవేక్షణ చేయించడమంటే హెచ్ఎంలను అవమానించడమే అవుతుందని, ఈ మేరకు పాఠశాల డైరెక్టర్‌కు వినతి పత్రం అందజేశామని పేర్కొన్నారు.

**ఇది తిరోగమన చర్య: డీటీఎఫ్**

టీచర్లకు పర్యవేక్షణ తనిఖీ బాధ్యతలు అప్పగించడాన్ని డీటీఎఫ్ వ్యతిరేకించింది. దీనిని తిరోగమన చర్యగా అభివర్ణించింది. విద్యాశాఖ ఉత్తర్వులను నిలిపివేయాలని డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమయ్య, లింగారెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇది విద్యాసంక్షోభానికి దారితీస్తుందని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీచేయాలని కోరారు.

**నిపుణుల చేత తనిఖీలు చేయించాలి: పీఆర్టీయూ తెలంగాణ**

నిపుణులు, రిసోర్స్ పర్సన్లచే తనిఖీలు చేయిస్తే మంచిదని పీఆర్టీయూ తెలంగాణ అధ్యక్షుడు చెన్నయ్య సూచించారు. టీచర్లల్లోనే విషయ నిపుణులున్నారు, పాఠ్యపుస్తక రచయితలూ ఉన్నారు వారి సేవలను వినియోగించుకోవచ్చునని పేర్కొన్నారు. తనిఖీలు భయపెట్టేలా ఉండొద్దు. ఘర్షణ వాతావరణాన్ని సృష్టించవద్దని కోరారు. తనిఖీల కోసం నియమించే వారి ఎంపిక విషయంలో అధికారులు జాగ్రత్త వహించాలని, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులను నియమించవద్దని, రాజకీయాలకు తావులేకుండా చూడాలని కోరారు.

**విద్యారంగ తిరోగమన చర్య: రాష్ట్రోపాధ్యాయ సంఘం**

ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లకు పాఠశాలల పర్యవేక్షణను అప్పగించడం ఆక్షేపణీయమని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వత్‌రెడ్డి, సదానందంగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయం తిరోగమన చర్య అని అభివర్ణించారు. 629 మండలాలు 1,871 క్లస్టర్ల పరిధిలోని 24,146 స్కూళ్లను తనిఖీ చేసే బాధ్యతలను అనుభవం ఉన్న ఉపాధ్యాయులకు అప్పగిస్తే బోధన కుంటుపడే ప్రమాదమున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. ఉత్తర్వులపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు పునరాలోచించాలని డిమాండ్ చేశారు.

**బోధనా ప్రమాణాలు దెబ్బతింటయ్: తపస్**

ఉపాధ్యాయులకు పాఠశాలల తనిఖీ బాధ్యతలు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హనుమంతరావు, సునావత్ సురేశ్ స్పష్టంచేశారు. ప్రభుత్వ అనాలోచిత విధానాలతో బోధనా ప్రమాణాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. పాఠాలు చెప్పే ఉపాధ్యాయులకు అదనపు బాధ్యతలు అప్పగించడం శోచనీయమని పేర్కొన్నారు.



# కాంగ్రెస్ రైతు భరోసా సంబరాలపై హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు

- రెండు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టినందుకు సంబరాలు చేయాలా?
- రూ. 15 వేలు ఇస్తానని చెప్పి రూ. 12 వేలు ఇస్తున్నందుకు సంబరాలు చేయాలా..?



**హైదరాబాద్ జూన్ 23(ప్రజాక్షేత్రం):**

వానాకాలం పంటకు రైతులు సిద్ధమవుతున్న వేళ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి ఖాతాల్లో జమచేస్తోంది. రైతులకు డబ్బులు అందడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రేవంత్ సర్కార్ రేపు రైతు భరోసా సంబరాలు నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ రైతు భరోసా సంబరాలపై హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టినందుకు సంబరాలు చేయాలా?.. రూ. 15 వేలు ఇస్తానని చెప్పి రూ. 12 వేలు ఇస్తున్నందుకు సంబరాలు చేయాలా..? రైతు భీమా, రుణ మాఫీ, పంటల బీమా చేయనందుకా, సన్న వడ్లకు బోనస్ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేయాలా అని ప్రశ్నించారు.


లగచర్ల, ధన్వాడ రైతులకు బేడీలు వేసి జైలుకు పంపినందుకు సంబరాలు చేయాలా.. రైతులకు ఎరువులు దొరక్క ఇబ్బందులు పడుతున్నందుకు సంబరాలు చేయాలా.. ఇదేనా రైతులపై సీఎం రేవంత్ కి ఉన్న ప్రేమ..?.. మీకు నిజాయితీ ఉంటే ఎగ్గొట్టిన రైతు భరోసా ఇచ్చి సంబరాలు చేయండి.. కేసీఆర్ 11 సార్లు రైతు బంధు ఇస్తే ఎలాంటి ఉత్సవాలు చేయలేదు.. కేసీఆర్ నాట్లకు నాట్లకు రైతు బంధు వేస్తే ఓట్లకు ఓట్లకు రేవంత్ రైతు భరోసా ఇస్తున్నాడు.. ఈ రోజు గాంధీ భవన్ లో గొర్రెలు తీసుకుపోయి యాదవులు తమ నిరసన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలు అంతా సగం సగం ఆగమాగం.. ఇచ్చిన ట్రాక్టర్ లో డీజిల్ లేకుండా చేయడమే కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడమా..? సీఎం రేవంత్ పాలనని గాలికి వదిలేశాడు.. కేసీఆర్ ఉన్నప్పుడు ఢిల్లీ నుంచి తెలంగాణ పల్లెలకు అనేక అవార్డులు వస్తే సీఎం రేవంత్ వచ్చాక గుండు సున్నా వచ్చాయి.. పరిపాలన అంటే ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టడం కాదు ప్రజలకు సేవ చేయాలని హరీష్‌రావు మండిపడ్డారు.

# భవిష్యత్ తరాల కోసం మొక్కలను నాటాలి

**శంకర్‌పల్లి మండల బిజెపి అధ్యక్షురాలు లీలావతి భయానంద్**

**శంకర్ పల్లి జూన్ 23(ప్రజాక్షేత్రం):** భవిష్యత్ తరాల కోసం మొక్కలను నాటాలని శంకర్ పల్లి మండలం బిజెపి పార్టీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్ అన్నారు. సోమవారం శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ పిలుపు మేరకు జిల్లాలో లక్ష మొక్కలు నాటడమే లక్ష్యంగా తీసుకున్న ఈ కార్యక్రమానికి ప్రతి బూతు 100 మొక్కలు నాటాల్సిందిగా పార్టీ పిలువు ఇవ్వడం జరిగింది. ఈ విషయాన్ని గమనించి మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్ ఆధ్వర్యంలో గోపులారం, దొంతాన్ పల్లి, మహారాజ్ పేట్ గ్రామాలలో స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం లీలావతి బయానంద్ మాట్లాడుతూ స్వచ్ఛ మైన, ఆహ్లాదరకమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. భూ మండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.





## తరాలుగా సాగు చేసుకుంటున్న భూమిపై యజమాన్య పు హక్కులు కల్పించండి

- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం
- మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ

**వికారాబాద్ జూన్ 23(ప్రజాక్షేత్రం):**

దుప్చర్ల గ్రామం బొమ్మరాసపేట్ మండలం నాటి మహబూబ్నగర్ నేటి వికారాబాద్ జిల్లా లోని గల గ్రామస్తులు ముఖ్యంగా దళితులు దాదాపుగా 200 సంవత్సరాల నుంచి దుప్చర్ల గ్రామంలో గల పెద్దవాగు సమీపాన దాదాపుగా 40 ఎకరాల మిగులు భూమిని ఈ నిరుపేదలు వాళ్ళ పూర్వికులు నుండి సాగు చేసుకుని బ్రతుకుతూ నాటి నుంచి నేటి వరకు యాజమాన్యపు హక్కుల కోసం తిరగని ప్రభుత్వ కార్యాలయాలు లేవు అయినను వారికి యాజమాన్యపు హక్కులిచ్చి వారికి న్యాయం చేసినటువంటి ఏ అధికారి కూడా లేదు. సోమవారం ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మరియు మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు ఈ పేద రైతుల విన్నపాన్ని వినతిపత్రం రూపంలో విన్నవించడం జరిగింది..

## భవిష్యత్ తరాల కోసం మొక్కలను నాటాలి

**శంకర్‌పల్లి మండల బిజెపి అధ్యక్షురాలు లీలావతి భయానంద్**

**శంకర్ పల్లి జూన్ 23(ప్రజాక్షేత్రం):** భవిష్యత్ తరాల కోసం మొక్కలను నాటాలని శంకర్ పల్లి మండలం బిజెపి పార్టీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్ అన్నారు. సోమవారం శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ పిలుపు మేరకు జిల్లాలో లక్ష మొక్కలు నాటడమే లక్ష్యంగా తీసుకున్న ఈ కార్యక్రమానికి ప్రతి బూతు 100 మొక్కలు నాటాల్సిందిగా పార్టీ పిలువు ఇవ్వడం జరిగింది. ఈ విషయాన్ని గమనించి మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్ ఆధ్వర్యంలో గోపులారం, దొంతాన్ పల్లి, మహారాజ్ పేట్ గ్రామాలలో స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం లీలావతి బయానంద్ మాట్లాడుతూ స్వచ్ఛమైన, ఆహ్లాదరకమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. భూ మండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## నూతన మెజిస్ట్రేట్ గా బాధ్యతలు స్వీకరించిన శిరీష

**అభినందనలు తెలియజేసిన సిఐ శివకుమార్, ఎస్సై నరేందర్.**

**ఆత్మకూర్ జూన్ 23(ప్రజాక్షేత్రం):**

ఆత్మకూర్ కోర్టుకి జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన శిరీష. మేడ్చల్ మల్కాజిగిరి కోర్టు నుండి బదిలీపై ఆత్మకూర్ జూనియర్ సివిల్ కోర్టుకు మెజిస్ట్రేటగా వచ్చిన శిరీషను పోలీస్ అధికారులు సిఐ శివకుమార్, ఎస్సై నరేందర్లు, అమరచింత ఎస్ఐ సురేష్, మదనపురం ఎస్ఐ కే శేఖర్, కొత్తకోట ఎస్సై ఆనంద్, ఆప్కార్ ఎస్సైలు మర్యాదపూర్వకం కలిసి పుష్పగుచ్చం అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఎమ్మార్పీఎస్ బలోపేతమే లక్ష్యం

**పూడూర్ మండల ఇన్చార్జి చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ**

**పూడూరు జూన్ 23(ప్రజాక్షేత్రం):** మండలంలోని మంచన్పల్లి గ్రామంలో మాదిగ యువతతో కుల పెద్దలతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కృష్ణ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి మాదిగ అని చెప్పుకోవడానికి సిగ్గుపడే ఆ రోజుల్లో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పేరు పక్కన పెట్టుకున్న తర్వాతనే మనం అందరం కూడా ధైర్యంగా చెప్పుకునేటటువంటి విషయాలు సమీక్ష సమావేశంలో చెప్పుకుంటూ రావడం మాదిగ జాతి ఆది జాంబవంతుని వారసుల అప్పటినుంచి ఈ ప్రపంచాన్ని ఏలేటటువంటి జంబుద్వీప వారసులం మనం మాదిగలం అని పిలుపునివ్వడం జరిగింది. మాదిగలు మందకృష్ణ మాదిగ అన్న చేసినటువంటి పోరాట ఫలితమే ఏబిసిడి వర్గీకరణ లక్ష్యం ఎమ్మార్పీఎస్ విజయోత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరికృష్ణ మాదిగ, కృష్ణ మాదిగ, వెంకటయ్య మాదిగ, శ్రీకాంత్ మాదిగ, దినేష్ మాదిగ, ఆనంద్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ, సాయన్న మాదిగ, రాములు మాదిగ, పవన్ మాదిగ, అనిల్ మాదిగ, విజయ్ మాదిగ, సురేష్ మాదిగ, ఆంజనేయులు మాదిగ, నాగేష్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ పాల్గొన్నారు.



# డబ్బుల్లేవు.. కొత్త పథకాలెట్లా?

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వ వర్గాల్లో చర్చ
- ప్రస్తుత పథకాల అమలుకే నానా కష్టాలు..
- రూపాయి రూపాయి పోగేయాల్సి వస్తున్న వైనం
- కొత్త పథకాలు ఇప్పట్లో సాధ్యం కానట్టే అంటున్న ఆర్థిక శాఖ వర్గాలు
- నిధుల లేమితోనే రాజీవ్ యువ వికాసం నిలుపుదల?
- పింఛన్ల పెంపులాంటి నిర్ణయాలకూ వెనుకంజ అందుకే..
- ప్రతినెలా ఖజానాకు వచ్చే రాబడిని మించి ఖర్చవుతున్న వైనం
- రాబడి రూ. 16,473 కోట్లు.. ఖర్చు రూ. 17 వేల కోట్లకు పైనే..
- భూముల అమ్మకాలు జరిగితేనే అదనపు ఆదాయం!
- 'నియోపొలిస్', హెచ్ఎండీఏ భూములపై సర్కారు ఆశలు
- 18 నెలల్లో రూ. 15వేల కోట్లు రాబట్టుకునే యోచన

**హైదరాబాద్ జూన్ 23(ప్రజాక్షేత్రం):**

ప్రస్తుతం అమల్లో ఉన్న పథకాలకే నానా కష్టాలు పడుతూ డబ్బులు సమకూర్చుకుంటున్న నేపథ్యంలో..ఇక కొత్త సంక్షేమ పథకాల అమలు ఇప్పట్లో సాధ్యం కాదనే చర్చ ప్రభుత్వ వర్గాల్లో జరుగుతోంది. ఆర్థిక కటకట నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలు నిలిపివేయాలంటూ మౌఖిక ఆదేశాలు జారీ అయ్యాయని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి.

ప్రతి నెలా ఖజానాకు వస్తున్న ఆదాయంతో అనివార్యంగా చేయాల్సిన ఖర్చుల సర్దుబాటు మాత్రమే జరుగుతోందని, ఇక ప్రస్తుతం అమల్లో ఉన్న పథకాలకు పెద్ద మొత్తంలో నిధులు అవసరమైనప్పుడు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోందని గుర్తు చేస్తున్నాయి.

ఈ నేపథ్యంలోనే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే ఆసరా పింఛన్లను పెంచి ఎన్నికలకు వెళ్లాలనుకున్నా సాధ్యం కాలేదని, రైతు భరోసా నిధులు జమ చేసేందుకు మాత్రమే వెసులుబాటు దొరికిందని చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో అదనపు ఆదాయం కావాలంటే భూముల అమ్మకమే శరణ్యమని స్పష్టం చేస్తున్నాయి.

**ఆదాయం అంతంత మాత్రమే..**

ఖజానా లెక్కలు పరిశీలిస్తే.. రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరిగే పరిస్థితులు కనిపించడం లేదు. ప్రతి నెలా ప్రభుత్వ సొంత రాబడులు రూ.12 వేల కోట్లకు మించడం లేదు. గత రెండేళ్ల గణాంకాలు పరిశీలించినా ఇదే విషయం స్పష్టమవుతోంది. తాజాగా కాగ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం.. 2025 ఏప్రిల్ నెలలో రూ.10,916 కోట్లు మాత్రమే పన్ను ఆదాయం వచ్చింది.

ఇందులో జీఎస్టీ కింద రూ.4 వేల కోట్లు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.1,126 కోట్లు, అమ్మకపు పన్ను రూపంలో రూ.2,700 కోట్లు, ఎక్సైజ్ ద్వారా రూ.1,300 కోట్లు, కేంద్ర పన్నుల రూపంలో రూ.1,100 కోట్లు వచ్చాయి. వీటితో పాటు అప్పులు, పన్నేతర ఆదాయం, కేంద్రం ఇచ్చే గ్రాంట్లు కలిపినా మొత్తం రాబడులు రూ.16,473 కోట్లు మాత్రమే.

**ప్రతి నెలా ఖర్చు ఇలా..**

ఖర్చుల విషయానికి వస్తే ప్రతి నెలా సగటున రూ.6 వేల కోట్ల వరకు రెవెన్యూ పద్దు కింద ఖర్చు చేయాల్సి వస్తోందని గణాంకాలు చెబుతున్నాయి. దీంతో పాటు రూ.2 వేల కోట్ల వరకు అప్పులకు వడ్డీల కింద, దాదాపు రూ.4 వేల కోట్లు (తాజాగా ప్రకటించిన డీఏతో కలిపి) ఉద్యోగులకు వేతనాల కింద, రూ.1,500 కోట్లు పింఛన్ల కింద, రూ.2,500 కోట్ల వరకు సబ్సిడీల కింద, రూ.1000-1500 కోట్లు మూలధన వ్యయం కింద ఖర్చు చేయాల్సి వస్తోంది.

ఇవన్నీ అనివార్యంగా చెల్లించాల్సినవే. ఇవన్నీ కలిపి రూ.17 వేల కోట్లు దాటుతున్నాయి. అయితే ప్రభుత్వ రాబడులు (అప్పులతో కలిపి) ఇంతకంటే తక్కువే ఉండటం గమనార్హం. ఈ నేపథ్యంలో కొంచెం అటుఇటుగా ఈ చేత్తో తీసుకుని ఆ చేత్తో ఇచ్చేటట్టే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఉండటం గమనార్హం.

కాగా రూపాయి అదనంగా ఖర్చు పెట్టాలన్నా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చెప్పినట్టు కడుపు కట్టుకోవాల్సిందేనని, ఎప్పటికప్పుడు సర్దుబాటుకు మాత్రమే నిధులు సరిపోతున్నాయని, ఏదైనా పథకానికి డబ్బులు కావాలంటే రూపాయి రూపాయి పోగేయాల్సి వస్తోందని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి.

హెచ్ఎండీఏపై ఆశలు..'నియోపొలిస్'పై కన్ను

ప్రస్తుత పరిస్థితుల్లో భూముల అమ్మకాల ద్వారా మాత్రమే అదనపు ఆదాయం వస్తుందనే చర్చ ప్రభుత్వ వర్గాల్లో జరుగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో అప్పుడే లోటు రూ.9 వేల కోట్లకు చేరినట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కంచ గచ్చిబౌలి భూముల అమ్మకాల ద్వారా రూ.20 వేల కోట్లు సమకూర్చుకుని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టాలన్న ఆలోచన కార్యరూపం దాల్చకపోవడంతో ఇక, హెచ్ఎండీఏ మీదనే ప్రభుత్వం ఆశలు పెట్టుకున్నట్టు కనిపిస్తోంది.



ముఖ్యంగా కోకాపేట్ నియోపొలిస్ భూముల అమ్మకాలను త్వరలోనే తెరపైకి తెచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక్కడ దాదాపు ఐదు ప్రాంతాల్లో భూముల అమ్మకాలకు అవకాశాలున్నట్టు ప్రభుత్వం అంచనా వేస్తోంది. మరోవైపు 18 హెచ్ఎండీఏ లేఅవుట్లలోని 2,414 ప్లాట్లు, ఉప్పల్ భగాయత్, తుర్కయంజాల్, ఇన్ముల్ నర్వలతో పాటు లేమూరు, కుర్మాల్‌గూడ, బాచుపల్లి, మేడిపల్లి, మోకిల, ప్రతాప సింగారం, బహదూర్‌పల్లి, పెద్ద కంజర్ల తదితర ప్రాంతాల్లోని ఓపెన్ ప్లాట్లు అమ్మడానికి కూడా సర్కారు రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది.

మొత్తం మీద 18 నెలల కాలంలో కనీసం రూ.12 వేల కోట్లను హెచ్ఎండీఏ భూముల అమ్మకాల ద్వారా రాబట్టుకోవాలని, నియోపొలిస్ భూముల అమ్మకాల ద్వారా మరో రూ.3 వేల కోట్ల వరకు సమకూర్చుకోవాలనే ఆలోచనలో ప్రభుత్వ వర్గాలున్నట్టు సమాచారం.

**ఎన్నికల సమయంలో అలా...**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పూర్తి అవగాహన ఉన్నట్లు చెప్పి పలు పథకాలను ప్రకటించిన కాంగ్రెస్ పెద్దలు.. ఇప్పుడు అమలు చేయాల్సి వచ్చేసరికి ఆదాయం పెరిగితే తప్ప అమలు చేయడం సాధ్యం కాదని, అప్పుల కిందే నెలకు రూ.6 వేల కోట్లు చెల్లించాల్సి రావడం వల్ల సంక్షేమ పథకాలకు నిధులు చాలడం లేదని అంటుండంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పెన్షన్ల పెంపు, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఏడాదిన్నర అయినా అమలు కాకపోగా... రైతుభరోసా కింద ఎకరాకు ఏటా ఇస్తామన్న మొత్తాన్ని రూ.15 వేల నుంచి రూ.12 వేలకు కుదించడాన్ని ప్రతిపక్షాలు ఎత్తిచూపుతున్నాయి. అది కూడా సక్రమంగా చెల్లించలేదని ఆరోపిస్తున్నాయి.

అలాగే ఉద్యోగులకు ఐదు డీఏలు చెల్లించాల్సి ఉండగా, రెండింటికి అమోదం తెలిపి.. ఒక డీఏ ఇప్పుడు చెల్లిస్తామని, మరో డీఏ ఆరునెలల తరవాత చెల్లిస్తామని చెప్పడం కూడా ఉద్యోగ వర్గాల్లో చర్చనీయాంశమయ్యింది. ఇక వేతన సవరణ ఊసే ప్రభుత్వం ఎత్తడం లేదని ఉద్యోగులు వాపోతుండగా.. ఆదాయం పెరిగితే తప్ప ఏమీ చేయలేని పరిస్థితి ఉందంటూ ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.


**పెరుగుతున్న బడ్జెట్ అంతరం**

ప్రస్తుత (2025-26) ఆర్థిక సంవత్సరానికి దాదాపు రూ.3.05 లక్షల కోట్ల బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. అంటే సగటున నెలకు రూ.25 వేల కోట్లు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. కానీ మొదటి రెండు నెలల ఆదాయ గణాంకాలను పరిశీలిస్తే అది రూ.16,500 కోట్లు దాటలేదు. అంటే రాష్ట్ర ప్రభుత్వ అంచనాలకు, వాస్తవ రాబడులకు మధ్య దాదాపు రూ.8,500 కోట్ల మేర తేడా వస్తోందన్న మాట.

గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే ఇది ఎక్కువే. 2024-25లో ప్రతిపాదించిన బడ్జెట్ ప్రకారం ప్రతినెలా సగటున రూ 23,500 కోట్ల వరకు సమకూర్చుకోవాలి. కానీ సగటున రూ.17 వేల కోట్ల నుంచి రూ.18 వేల కోట్ల వరకే రాబడులు వచ్చాయి. అంటే ప్రతినెలా సుమారు రూ.6 వేల కోట్లు తక్కువ వచ్చింది. ఇప్పుడు ఆ తేడా ఏకంగా రూ.8,500 కోట్లకు చేరడం గమనార్హం.

## తెలంగాణలో భారీగా తగ్గబోతున్న ఎంపీటీసీ స్థానాలు.. కారణమిదే..!!

- తెలంగాణలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు
- నిర్వహించేందుకు రేవంత్ సర్కార్ కసరత్తు
- ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి.




**తెలంగాణ బ్యూరో జూన్ 23(ప్రజాక్షేత్రం):** ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడమే ఆలస్యం అని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. జులై చివరి నాటికి లేదంటే ఆగస్టు మొదటి వారానికి.. స్థానిక సంస్థల్లో కొత్త పాలక మండలి కొలవు దీరనుందని అధికారులు చెబుతున్నారు. ఇక గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి అప్పుడే మొదలయ్యింది. ఇదిలా ఉంటే తాజాగా ఒక ఆసక్తికర వార్త ప్రచారం అవుతుంది. ఇంతకు అది ఏంటంటే.. తెలంగాణలో ఎంపీటీసీ స్థానాలు తగ్గబోతున్నాయట. ఆ వివరాలు.. తెలంగాణ రాష్ట్రంలోని 566 జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు ఎలక్షన్ నిర్వహించేందుకు పంచాయత్ రాజ్ శాఖ రెడీ అవుతోంది. దీనికి సంబంధించి తుది జాబితా ఖరారు చేసింది. ప్రస్తుతం ఎన్నికల నిర్వహణ, రిజర్వేషన్ల అమలు వంటి అంశాలను ఓ కొలిక్కి తెచ్చే పనిలో బిజీగా ఉంది. దీనితో పాటుగా.. తెలంగాణలో ఎంపీటీసీల స్థానాల సంఖ్యను కూడా ఫైనల్ చేయనున్నారు అధికారులు. ఇప్పటి వరకు తెలంగాణలో 5,817 ఎంపీటీసీ స్థానాలు ఉండగా ఇప్పుడు ఆ సంఖ్య తగ్గనుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. తెలంగాణలో ఎంపీటీసీ స్థానాలు తగ్గనున్నాయిని అధికారులు తెలుపుతున్నారు. ఇటీవల రాష్ట్రంలో కొత్త మున్సిపాలిటీలు ఏర్పాటు చేయడమే ఇందుకు కారణం అంటున్నారు. అంతేకాక కార్పొరేషన్ సమీపంలోని గ్రామాలను వాటిల్లోనే విలీనం చేశారు. దీంతో పాటుగా మేడ్చల్ జిల్లా మొత్తాన్ని అర్బన్ ప్రాంతంగా మార్చడమే కాక.. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి మండలాలన్నింటిని మున్సిపాలిటీలుగా మార్చారు. దీంతో ఎంపీటీసీ సభ్యుల సంఖ్య తగ్గనుందని అధికారులు తెలుపుతున్నారు. ఇదిలా ఉంటే 2019లో 32 జిల్లా పరిషత్ ఛైర్మన్లు, 539 జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. కానీ ఈ సారి మాత్రం 31 జిల్లా పరిషత్, 566 జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించబోతున్నారు. ఇక తాజా జాబితా ప్రకారం చూసుకుంటే రాష్ట్రంలో అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 33 జెడ్పీటీసీ స్థానాలు ఉండగా.. ఆ తర్వాత స్థానంలో నిజామాబాద్ ఉంది. ఇక్కడ 31 జెడ్పీటీసీ స్థానాలున్నాయి. ఆ తర్వాత సంగారెడ్డి, సిద్ధిపేట జిల్లాల్లో 26, కామారెడ్డిలో 25 జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. అతి తక్కువ జెడ్పీటీసీ స్థానాలు ఉన్నది.. మంత్రి సీతక్క సారథ్యం వహిస్తోన్న ములుగు జిల్లాలో. ఇక్కడ కేవలం 10 జెడ్పీటీసీ స్థానాలే ఉన్నాయి. ఇక త్వరలోనే వీటికి ఎన్నికలు నిర్వహించేందుకు రెడీ అవుతున్నారు. అలానే స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా త్వరలోనే నోటిఫికేషన్ విడుదల కానుంది.



## మాకు దారి చూపండి.

- రోడ్డును కబ్జా చేసి ప్రహరీ కట్టిన రియల్ ఎస్టేట్ సంస్థ.
- న్యాయం చేయాలని ఓడీఎఫ్ ఉద్యోగుల మొర.
- చేవెళ్ల ఆర్డీవో చంద్రకళకు వినతి పత్రం అందజేత.

**చేవెళ్ల, జూన్ 23(ప్రజాక్షేత్రం):**

మాకు "దారి" చూపండి మహా ప్రభు అంటూ ఓడిఎఫ్ (ఫ్యాక్టరీ)ఉద్యోగులు చేవెళ్ల డివిజన్ అధికారి చంద్రకళ కు విన్నపించుకున్నారు. తమ ప్లాట్లకు వెళ్లే రోడ్డును ఓ రియల్ ఎస్టేట్ సంస్థ వాళ్లు కబ్జా చేసి కాంపౌండ్ వాల్ కట్టారని ఓడీఫ్ (ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ) ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాట్లకు వెళ్లేందుకు దారి చూపించాలని కోరుతూ సోమవారం చేవెళ్ల ఆర్డీవో చంద్రకళకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉద్యోగులంతా కలిసి 1990 లో శంకర్ పల్లి పరిధి సింగాపురంలోని సర్వే నెం. 51 లో శంకర్ పల్లి-ఓడీఎఫ్ రోడ్డుకు రెండో బిట్ అయిన 3 ఎకరాల 8.5 గుంటల భూమిని కె. మాణిక్యమ్మ వద్ద కొనుగోలు చేశామని చెప్పారు. 1992 లో గ్రామ పంచాయతీ అనుమతితో బాలాజీ ఓడీఎఫ్ కాలనీ పేరుతో 58 ప్లాట్లుగా లేఅవుట్ చేశామని, దీనికి 1983లోనే జీపీ అనుమతి పొందిన 52 సర్వే నెంబర్(8.39 ఎకరాలు) నుంచి 30 ఫీట్ల రోడ్డు ఉందని తెలిపారు. దాదాపు 35 ఏండ్లుగా ఎలాంటి సమస్య రాలేదని, గత ప్రభుత్వంలో ఈ రెండు సర్వే నెంబర్లలోని ప్లాట్లకు ఎల్ ఆర్ఎస్ కూడా చేయించుకున్నామని వెల్లడించారు. కానీ, ఇటీవల తమ ప్లాట్ల పక్కన వెంచర్ చేసిన 'సిల్ప లాచగారి గ్రాండూర్' రియల్ ఎస్టేట్ సంస్థ రోడ్డును కబ్జా చేసి ప్రహరీ నిర్మించిందని ఆరోపించారు. ప్రస్తుతం తమలో చాలా మంది రిటైర్డ్ అయ్యారని, ఇల్లు కట్టుకుందామంటే దారి లేకుండా పోయిందని వాపోయారు. పలుమార్లు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినా సమస్య తీరలేదని, ప్రభుత్వం చొరవ తీసుకొని న్యాయం చేయాలని కోరారు. స్పందించిన ఆర్డీవో వెంటనే ఫీల్డ్ విజిట్ చేసి సమస్య పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఓడీఎఫ్ కాలనీ ప్రెసిడెంట్ ఎంఈవీ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, సెక్రటరీ అర్జున్, జాయింట్ సెక్రటరీ సురేష్, ట్రెజరర్ ప్రతాప్ రాజు పాల్గొన్నారు.

## చక చక సాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 23(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల లోని తాళ్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పనులు చక చక జరుగుతున్నాయి, కాంగ్రెస్ హయాంలో రేవంత్ రెడ్డి సర్కార్ పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల శ్రీకారం చుట్టినప్పటికీ లబ్ధి దారులు పనులు ముమ్మరంగా చేపడుతున్నారు, బిల్లులు రాక అనేక ఇబ్బందులు, ఇందిరమ్మ ఇల్లు పూర్తిస్థాయి దశలోనిర్మించినప్పటికీ అధికారులు పర్యవేక్షించి కనీసం మొదటి బిల్లులైనా చెల్లిస్తే మిగతా పనులు వేగవంతం చేస్తామని తాళ్లపల్లి ఇంటి యజమాని బాస పర్వతాలు, అధికారులకు మొరపెట్టుకున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మొదటి బిల్లులు చెల్లిస్తే పనులు మరింత వేగవంతం చేస్తామని షాబాద్, చేవెళ్ల, మండల దాని మారుమూల గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**చందన్ వెళ్లి డాక్టర్ ప్రణీత్ వెల్లడి**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 23(ప్రజాక్షేత్రం):** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని చందనవెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దాని మారుమూల గ్రామాల ప్రజలు ప్రస్తుత వర్షాకాల ప్రభావం వల్ల అనేక వ్యాధులు పొంచి ఉన్నాయని చందనవెల్లి డాక్టర్ ప్రణీత్ ఒక ప్రకటనలో తెలిపారు, ప్రస్తుత వర్షాకాలంలో డెంగ్యూ వ్యాధుల ప్రబలకుండా ఇంటిముందు గుంతల నీరు నిలవకుండా చూసుకోవాలన్నారు, దోమలు అనేకంగా ఉన్నప్పటికీ ముందు జాగ్రత్తలు పాటించాలన్నారు. వర్షాకాలంలో జ్వరం తదితరు లాంటివి సంభవిస్తే వెంటనే చందన వెళ్లి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స చేయించుకోవాలన్నారు, వర్షాకాలంలో ముందు జాగ్రత్త పాటిస్తే రోగాలను అదుపులోకి ఉంచుకునే అవకాశం ఉందన్నారు, ఈ విషయం చందన వెళ్లి దాన్ని మారుమూల గ్రామాల ప్రజలు ముందు జాగ్రత్త వహించాలని ఆయన ప్రజలను కోరారు.



## ఆర్థిక సహాయం అందజేత ఏజేఆర్ ఫౌండేషన్

**వలిగొండ,జూన్ 23(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని వెలువర్తిగ్రామానికి చెందిన, ఏడవల్లి కిష్టయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.సమాచారం తెలుసుకున్న వెంటనే దశదినకర్మ కి వారి కుటుంబ సభ్యులకి ఏజే ఆర్ ఫౌండేషన్ ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5000 రూపాయలు అందజేశారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి నారమళ్ళఉప్పలయ్య, బూడిది పాపయ్య ,రమేష్ ,టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గొడ్డలితో నరికి మహిళా దారుణ హత్య

**నిజామాబాద్ జిల్లాలో కలకలం**
**మహిళ దారుణ హత్య**



**నిజామాబాద్,జూన్ 23(ప్రజాక్షేత్రం):**బోధన్ మండలంలోని పెంటకుర్దు గ్రామంలో గైక్వాడ్ చంద్రకళ (60) అనే మహిళ హత్యకు గురైన సంఘటన సోమవారం వెలుగు చూసింది. సమాచారం అందుకున్న బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.స్థానికుల నుంచి సమాచారం సేకరిస్తూ ఆదివారం రాత్రి చంద్రకళ గొడ్డలితో నరికి హత్యకు గురైనట్టు అనుమానిస్తున్నారు.చంద్రకళ కు ఇద్దరు కొడుకులు కూతురు కాగా వారిద్దరికీ పెళ్లిళ్లు అయినవి వారు మహారాష్ట్రలో జీవిస్తున్నారు.ఆమె ఒంటరిగానే ఈ గ్రామంలో ఉంటున్నట్లు తెలిసింది. చంద్రకళ ను కొడుకే హత్య చేసినట్లు ప్రాథమికంగా పోలీసులు విచారణలో తెలిసిందని బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు తెలిపారు.డబ్బుల కోసం ఈ అఘాయిత్యానికి పాల్పడ్డట్టు తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని మృతిదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## 'యువత పోరు" బైక్ ర్యాలీ కార్యక్రమంలో బంగారుపాళ్యం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు మొగిలి గజేంద్ర.

**చిత్తూరు జిల్లాలో భారీ**
**ఎత్తున యువత పోరు**

**బంగారుపాళ్యం,జూన్ 23(ప్రజాక్షేత్రం):** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం యువజన విభాగం అధ్యక్షులు మొగిలి గజేంద్ర ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10:30 గంటలకు, బంగారుపాళ్యం నుండి 100 మందితో స్కూటర్లలో ర్యాలీతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, జిల్లా యువత అధ్యక్షులు ఉదయ వంశీ, పూతలపట్టు నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ ఆదేశాల మేరకు చిత్తూరు కలెక్టరేట్ ఆఫీస్ వరకు వెళ్లడం జరిగింది. నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ చంద్రబాబు సర్కారుపై నిరసనగళం తెలుపుతూ... నిరుద్యోగులతో కలసి కలెక్టర్ కు డిమాండ్లతో యువత పోరులో భాగంగా పోలీసులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగ భృతి, విద్యా దీవెన, వసతి దీవెన, గోవిందా? గోవిందా? అంటూ కలెక్టరేట్ ముందు ఫ్లెక్స్ కార్డులు పట్టుకొని బ్యానర్లతో నినాదాలతో హోరెత్తించారు. సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని, ఉచిత బస్సు ప్రయాణం కోసం మహిళలు ఎదురుచూస్తున్నారని యువత ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట ప్రకారం నెలకు 3000 రూపాయల నిరుద్యోగ భృతి, ఫీజు రియంబర్స్మెంట్ అందించాలని యువత, నిరుద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బంగారుపాళ్యం మండల యువత అధ్యక్షులు గజేంద్రతోపాటు, మండలంలోని 41 పంచాయతీల నుండి యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రైలు కింద పడి మహిళ మృతి



**నిజామాబాద్,జూన్23(ప్రజాక్షేత్రం):**నందిపేట్ పట్టణ కేంద్రానికి చెందిన మాడబోయి లక్ష్మీబాయి (50) ప్రమాదవశాత్తు ఆర్మూర్ మామిడిపల్లి రైల్వే స్టేషన్ కి సమీపంలో గోవింద్ పెట్ బ్రిడ్జి నుంచి కొద్ది దూరంలో రైలు కింద పడి మృతి చెందిన ఘటన ఆర్మూర్ లో చోటు చేసుకుంది.ఉదయం ప్యాసింజర్ రైలు ఢీకొనడంతో సుమారు రెండు గంటల పాటు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుండగా వెనక వచ్చిన గూడ్స్ రైలు లోకో పైలట్ ఆమెను చూసి రైలు ఆపి అత్యవసర సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి ఆసుపత్రికి తరలించే లోపు మృతి చెందినట్లు ఘటనా స్థలంలో ఉన్న వారు తెలిపారు. బాధితురాలకు భర్త ఒక కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.పెద్దకూతురు ఆర్మూర్ లో నివాసం ఉండగా ఆమెను చూడడానికి వచ్చింది అన్నారు.

## తుంగతుర్తి ప్రజలకు డ్రగ్స్ నివారణపై పోలీసు సిబ్బంది పోలీసు కళాబృందం తో అవగాహన

**సీఐ నరసింహారావు,**
**ఎస్సై క్రాంతి కుమార్**



**తుంగతుర్తి జూన్ 23(ప్రజాక్షేత్రం):**మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా సోమవారం సంత చౌరస్తాలో సిఐ నరసింహారావు, ఎస్ఐ క్రాంతి కుమార్ ప్రజలకు డ్రగ్స్ నివారణపై తుంగతుర్తి పోలీసు సిబ్బంది పోలీసు కళాబృందంతో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ మన పిల్లలు మన యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా చూడాలని ఎవరైనా ఇలాంటి వాటికి అలవాటు పడితే తక్షణం పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. మన గ్రామాలను డ్రగ్స్ రహిత గంజాయి రహిత గ్రామాలుగా మార్చుకోవాలని కోరారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల యువశక్తి నిర్వీర్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ రాంబాబు, మహేష్ సాయి, కలబంద ఇన్చార్జ్ ఎల్లయ్య సభ్యులు గోపయ్య కృష్ణ నాగార్జున ఈశ్వర చారి గురులింగం పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన జీహెచ్ఎంసీ ఏఈ మనీషా

- హైదరాబాద్ జీహెచ్ఎంసీలో మరో అవినీతి చేప
- గోల్నాక ఏఈ టి. మనీషా రూ.15,000 లంచం స్వీకరిస్తూ ఏసీబీకి చిక్కిన వైనం
- కాంట్రాక్టర్ బిల్లుల ప్రాసెసింగ్ కోసం ముడుపులు డిమాండ్
- ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే 1064కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ సూచన
- ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా



**హైదరాబాద్ జూన్ 23(ప్రజాక్షేత్రం):**
హైదరాబాద్ నగరంలోని బల్దియాలో మరో అవినీతి అధికారి ఏసీబీ అధికారుల వలకు చిక్కారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోని అంబర్‌పేట సర్కిల్‌లో పనిచేస్తున్న మనీషా అనే మహిళా అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) లంచం తీసుకుంటూ సోమవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళితే, జీహెచ్ఎంసీ వార్డ్ నెం2, నెహ్రూ నగర్, గోల్నాక, అంబర్‌పేట కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న టి. మనీషా, ఓ కాంట్రాక్టర్‌కు చెందిన బిల్లులను ప్రాసెస్ చేసి ఉన్నతాధికారులకు పంపేందుకు లంచం డిమాండ్ చేశారు. ఈ క్రమంలో, ఫిర్యాదుదారుడి నుంచి రూ.15,000 లంచంగా స్వీకరిస్తుండగా తెలంగాణ ఏసీబీ అధికారులు ఆమెను పట్టుకున్నారు. ఇదే పని కోసం ఆమె ఇదివరకే రూ.5,000 తీసుకున్నారని ఏసీబీ అధికారులు తమ ప్రకటనలో తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పక్కా ప్రణాళికతో ఏసీబీ అధికారులు ఈ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు ప్రజలకు కీలక సూచన చేశారు. ఏ ప్రభుత్వ కార్యాలయంలోనైనా, ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం డిమాండ్ చేస్తే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇటువంటి ఘటనలపై ఫిర్యాదు చేయడానికి ఏసీబీ తెలంగాణ టోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని సూచించారు. అంతేకాకుండా, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (తెలంగాణ ఏసీబీ) మరియు అధికారిక వెబ్‌సైట్ (https://acb.telangana.gov.in) ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చని ఏసీబీ అధికారులు వివరించారు. లంచం గురించి సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని, వారి భద్రతకు పూర్తి ప్రాధాన్యత ఇస్తామని ఏసీబీ స్పష్టం చేసింది. పట్టుబడిన ఏఈ మనీషాపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి, చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.




## ప్రజా గాయకుడు ఉద్యమనేత సాయిచంద్ యాదిలో 29న తేదీన సాయిచంద్ విగ్రహ ప్రతిష్టాపన

**వాల్ పోస్టర్ను విడుదల చేసిన మాజీ**
**రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రజని సాయిచంద్**

**ఆత్మకూర్ జూన్, 23, (ప్రజాక్షేత్రం):**వనపర్తి జిల్లా అమరచింత పట్టణ కేంద్రంలో ప్రజా గాయకుడు ఉద్యమ నేత యువకుడు తెలంగాణ రాష్ట్ర గెడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ దివంగత నేత వేద సాయిచంద్ విగ్రహ ప్రతిష్టాపన ఈనెల 29 వ తేదీన అమరచింత పట్టణ కేంద్రంలో జరగనుంది కావున ఇట్టి కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొనున్నారు. కావున ఇట్టి కార్యక్రమం యొక్క వాల్పోస్టర్ను స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో సోమవారం రోజు రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ రజనీ సాయిచంద్ విడుదల చేశారు. ఇట్టి కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎం. రవికుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి మాజీ కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎక్కడా ఎరువుల కొరత లేకుండా వ్యవసాయ అధికారులు చూడాలి.

- రైతులకు కావాల్సిన ఎరువులను డీలర్లతో మాట్లాడి గోదాములలో నిల్వ ఉంచాలి.
- వ్యవసాయ అధికారులు, డీలర్లతో జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి సమీక్ష.

**రంగారెడ్డి జిల్లా జూన్ 23(ప్రజాక్షేత్రం):**జిల్లాలోని రైతులకు ఎక్కడా ఎరువుల కొరత లేకుండా వ్యవసాయ అధికారులు డీలర్లు సమన్వయంతో పనిచేసి రైతులకు కావలసిన ఎరువులను సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎరువుల సరఫరా పై జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, వ్యవసాయ అధికారులు, ఎరువుల డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారులు ఆయా మండలాల్లో పండే పంటలు, వాటి విస్తీర్ణనానికి ఏ మేరకు ఎరువుల అవసరం అవుతాయని ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుని కావాల్సిన ఎరువులను ఆయా కంపెనీల డీలర్లతో మాట్లాడి గోదాములలో నిల్వ ఉంచాలని అన్నారు. ఎక్కడైనా ఎరువులతో ఇబ్బంది పడుతున్నట్లు వార్తలు వస్తే వారిపై చర్యలు తీసుకుంటామని, వ్యవసాయ అధికారులు బాధ్యతతో పని చేయాలని తెలిపారు. మార్కెట్లో మంచి రాబడి వచ్చే ఎరువుల పై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. సహకార శాఖ వ్యవసాయ శాఖ అధికారులు తమ సొసైటీల ద్వారా సమన్వయంతో ఎరువుల సరఫరాలో ఎలాంటి సమస్యలు లేకుండా చేసుకోవాలని సూచించారు. మండలాల వారిగా అధికారులతో ఏదైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. డీలర్లు సరైన సమయంలో ఎరువులను తెప్పించాలని గోదాములు సరిపడా లేకుంటే అద్దెకైన కొంతకాలం తీసుకొని నిలువ చేయాలని అన్నారు. విత్తనాల విషయంలో మంచి నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలని మండల స్థాయి అధికారులు గుర్తించాలని తెలిపారు. రైతు భరోసా పడిన రైతులను మంగళవారం రైతు వేదిక వద్దకు తీసుకురావాలని తెలుపుతూ, మంగళవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి కార్యక్రమం ఉన్నందున రైతు వేదికలకు రైతు భరోసా పడిన రైతులను తీసుకొని రావాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నర్సింహా రావు, డిసిఎస్ఓ, మండలాల వ్యవసాయ అధికారులు, డీలర్లు వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## బీసీలకు 42 % రిజర్వేషన్లు.అమ్మలు తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**బీసీ యువజన సంఘం**
**రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**

**మిర్యాలగూడ,జూన్ 23(ప్రజాక్షేత్రం):**బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లపై చట్టం చేసిన తర్వాతే ఎన్నికల నిర్వహించాలనీ డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లకు చట్టం చేయకుండా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే ఊరుకునే సమస్యే లేదు బీసీ రిజర్వేషన్లు అమ్మలకు రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి అధికారం ఉన్నా కూడా సమస్యను కేంద్ర ప్రభుత్వం మీదికి నెట్టడం నీచమైన చర్య అని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నది బీసీలే ఏ రాజకీయ పార్టీ తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న బీసీల మద్దతు పూర్తిస్థాయిలో ఆ పార్టీలకు అవసరమని ఆయన అన్నారు బీసీల రిజర్వేషన్ల పెంపుకు అన్ని పార్టీలు సహకరించాలని ఆయన అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లకు చట్టబద్ధత వచ్చిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆయన హెచ్చరించారూ. లేని యెడల బీసీలు పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు రిజర్వేషన్లపై స్పష్టత లేకుండా ఎన్నికలకు పోతే రాష్ట్రవ్యాప్తంగా బీసీల ఉద్యమం తీవ్ర స్థాయిలో ఉంటుందని ఆయన హెచ్చరించారు బీసీలను చిన్న చూపు చూస్తున్న కొన్ని రాజకీయ పార్టీలకు బీసీల సత్తా ఏంటో త్వరలో తెలుస్తుందని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మురళి యాదవ్,ఈశ్వర చారి,ఉన్న రాములు,సైదులు తదితరులు పాల్గొన్నారు.




## రాక్ వెల్ ఇంటర్నేషనల్ పాఠశాల ఆధ్వర్యంలో రైతులకు వరి విత్తనాల పంపిణీ

**కార్యక్రమాన్ని నిర్వహించిన మాజీ**
**సర్పంచ్ పాడవు శ్రీనివాస్**

**శంకర్ పల్లి జూన్ 23(ప్రజాక్షేత్రం):**శంకర్ పల్లి మండల పరిధిలోని గోపులారం గ్రామంలో క్షేత్రస్థాయిలో రైతులకు మద్దతుగా సేవా కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గండిపేట్‌కు చెందిన రాక్ వెల్ ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గ్రామంలో వర్షాకాలం వరి సాగు కోసం అవసరమైన నాణ్యమైన వరి విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్దఎత్తున హాజరై ఈ సహాయాన్ని హర్షపూర్వకంగా స్వీకరించారు. రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో విద్యార్థుల్లో సహానుభూతి, సామాజిక బాధ్యత పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పొడవు శ్రీనివాస్ తెలిపారు. ఈవిధంగా విద్యార్థులకు రైతుల కష్టాలు, పండించే ప్రక్రియపై అవగాహన కలిగితే భవిష్యత్తులో వారు వ్యవసాయం పట్ల గౌరవం కలిగి ఉంటారు అని ఆయన అన్నారు. రాక్ వెల్ పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, "రైతు దేశానికి వెన్నుముక, రైతులు పండించకపోతే ఆహారం ఉండదు. కేవలం విత్తనాలే కాదు, భవిష్యత్తులో మరిన్ని విధాలుగా మద్దతుగా ఉండేందుకు మేము సిద్ధంగా ఉన్నాము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో సమాజపట్ల బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం కలిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ తేజ, అనిల్ కుమార్, వినాయక్, గ్రామ పంచాయతీ సెక్రటరీ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులెవ్వరూ ఈ సేవా కార్యక్రమాన్ని మరువలేరని, ఇలాంటి ఉదార చర్యలు మరెన్నో జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



# కామారెడ్డి అభివృద్ధిని అడ్డుకుంటున్న ఎమ్మెల్యే

**డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు**

**కామారెడ్డి,జూన్ 23 (ప్రజాక్షేత్రం):**గత ఎన్నికల ముందు గుళ్ళు గోపురాలు తిరుగుతూ దేవుని పేరు చెప్పి ప్రజల మనోభావాలతో ఆడుకుంటూ అమలు కాని హామీలు ఇస్తూ ప్రజలకు శఠగోపం పెట్టావు కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. కుట్లో రాయి తీయనోడు ఏట్లో రాయి తీ స్తానన్న చందంగా కామారెడ్డి ఎమ్మెల్యే పనితీరు ఉందన్నారు. కామారెడ్డి అభివృద్ధి చేయమంటే హైదరాబాద్ పోయి హైడ్రా గురించి మాట్లాడతాడాని ఎమ్మెల్యే చేసిన వాగ్దానాలు ఒకటి కూడా అమలు చేయలేదన్నారు. ఇంటి వద్ద న్యాయ వాద బృందాన్ని ఏర్పాటు చేసి కబ్జాలకు గురైన భూములను ఇప్పిస్తానని ప్రగల్భాలు పలికావు మరి ఎంతమందికి న్యాయం చేశావని ప్రశ్నించారు. దమ్ముంటే ముందు డిగ్రీ కాలేజ్ భూముల్లో జరిగిన కబ్జాల గురించి మాట్లాడాలన్నారు. గ్రామ గ్రామాన వాడ వాడ ఫిర్యాదుల పెట్టెను పెట్టి ఎంతమంది ఫిర్యాదు చేశారు ఎంతమందికి న్యాయం చేశావో చెప్పాలని ఎమ్మెల్యే ను డిమాండ్ చేశారు.అభివృద్ధి జరుగుతుంటే సహించలేక ప్రోటోకాల్ జగడం మొదలుపెడుతున్నాడన్నారు. మళ్లీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదంటూ అబద్ధపు మాటలు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. అభివృద్ధి చేతకాని ఎమ్మెల్యే మాటలతో అభివృద్ధి చేస్తా అంటే కుదరదు నిధులతో అభివృద్ధి చేయాలన్నారు. అకాల వర్షాలకు కామారెడ్డి పట్టణం అతలాకుతలమైతే కనీసం వారిని పలకరించిన పాపాన పోలేదన్నారు. గెలిచి 18 నెలలు గడుస్తున్నాయి కేంద్ర నిధులు అయితే ఒక్క రూపాయి తేలేదన్నారు.రాష్ట్ర నిధులు తీసుకువచ్చి కామారెడ్డి ని అభివృద్ధి చేస్తామంటే దానిపై ఫిర్యాదులు చేస్తూ అడ్డుకోవడం దేనికి అని ప్రశ్నించారు.సొంతగా 150 కోట్ల నిధులు తెచ్చి చేస్తానన్న అభివృద్ధి ఏది అని ప్రశ్నించారు. ఇప్పటివరకు ఎన్ని కల్లాలు కట్టావు. ఎన్ని మోడల్ స్కూల్ కట్టావు. ఎన్ని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్



కట్టావు. క్రీడాకారుల కోసం ఎన్ని స్టేడియాలు కట్టావు. నీ ఉపాధి శిక్షణ కేంద్రం ఎక్కడ ఉంది. రైతు సేవ కేంద్రాలు ఎక్కడ అంటూ ప్రశ్నించారు. కె.పి రాజారెడ్డి ఫౌండేషన్ నిధులతో అభివృద్ధి చేస్తానని చెప్పి దేశ విదేశాలలో ఉన్న దాతలతో నిధులు సమకూర్చి నీవు అభివృద్ధి పడ్డా నియోజకవర్గమైతే నీవల్ల అభివృద్ధి కాలేదన్నారు. మళ్లీ ఇప్పుడు స్థానిక ఎన్నికలు దగ్గర పడటంతో మళ్లీ సెంటిమెంట్ తో గ్రామ గ్రామాన తిరుగుతూ గుళ్ల పేరుతో మోసం చేద్దాం అంటే ప్రజలు ఎవరు కూడా నిన్ను నమ్మే స్థితిలో లేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంది స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి,పీసీసీ జనరల్ సెక్రటరీ ఇంద్రకరణ్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నౌసిలాల్ నాయక్. గూడెం శ్రీనివాస్ రెడ్డి,భీమ్ రెడ్డి,సుతారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవులకు మంత్రి పదవి ఇవ్వండి


**జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్**

**చౌటుప్పల్,జూన్ 23(ప్రజాక్షేత్రం):**తెలంగాణ రాష్ట్రంలో40 లక్షల మంది ఉన్న యాదవ కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.సోమవారం జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్ పిలుపు మేరకు గొల్ల కురుమలకు మంత్రి పదవితో పాటు 3 ఎమ్మెల్సీలు 6 కార్పొరేషన్ పదవులు కేటాయించాలని,పీసీసీలో సముచితస్థానం కల్పించాలని తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయమైన గాంధీభవన్ ముందు శాంతియుతంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. యాదవ గొల్ల కురుమలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని నామినేటెడ్ పదవులలో గొల్ల కురుమలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గొర్రెలు, మేకలకు వైద్య సదుపాయం, బీమా సదుపాయం కల్పించాలని కోరారు.తమ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇచ్చేంతవరకు ఈ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. నా యొక్క పిలుపుమేరకు చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి యాదవ కుల బాంధవులు ఈ నిరసన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ యొక్క నిరసన కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండలం నుండి వెళ్లిన యాదవులు యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మార్గం నరసింహ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మార్గం వెంకటేష్,జిల్లా ఉపాధ్యక్షులు ఎర సాని సతీష్ యాదవ్,మండల ఉపాధ్యక్షులు గజ్జి పాండు యాదవ్,ఎర్రగోని మల్లేష్ యాదవ్,జాల అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అండ్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ప్రేమానందం.

**కొండాపూర్,జూన్ 23 (ప్రజాక్షేత్రం):**మండల పరిధిలోని తెర్పోల్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ కుమార్తె లలిత అమూల్య జంగయ్య జాన్ వివాహ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమంలో గోపులారం గ్రామానికి చెందిన డి.ప్రేమానందం రాష్ట్ర నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అండ్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, , కొండాపూర్ మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి,తెర్పోల్ యూవ నాయకులు సతీష్, పట్నం రత్నయ్య, కొండాపూర్ మండలం మాజీ యువజన అధ్యక్షులు సునీల్,మండల నాయకులు,డి జానయ్య,విద్యానందం, మోన్ బుచ్చయ్య, అంబేద్కర్ కొండాపూర్ మండల మోహన్ రాజు, జి శంకరయ్య,విజయరావ్,సంజీవరావు,పౌలు, తెర్పోల్ యువకులు బంధువులు సంఘస్తులు, మాందాపూర్ గ్రామ యువకులు బంధువులు స్నేహితులు తదితరులు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.



## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు

- **మల్కాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ.**
- **పేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్.**

**కొండాపూర్,జూన్ 23(ప్రజాక్షేత్రం);**కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో పేదల గృహ నిర్మాణాలకు అండగా నిలిచింది. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం కూడా ఇందురమ్మ అందిస్తుందని సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్ అన్నారు.సోమవారం కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన లబ్దిదారులకు ఇంటి నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతీ ఒక్క నిరుపేద కుటుంబాలు ఉపయోగించుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుందన్నారు. యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసుకోవాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు మామిడిపల్లి అనిల్, ఫహీం ,అస్గర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రైతుల వ్యవసాయ ప్రణాళికపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం




- **రైతుల వ్యవసాయ ప్రణాళికపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం**
- **రైతులకు సరిపడా విత్తనాలు ఎరువులు రుణాలు అందించాలి**
- **రైతాంగ సమస్యలపై జులై 7న రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు**
- **ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశ నిర్ణయం**

**నర్సంపేట,జూన్ 23(ప్రజా క్షేత్రం):**ప్రస్తుత వ్యవసాయ సీజన్లో రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు రుణాలు పరికరాలు సరిపడా అందించే విధంగా సమగ్ర ప్రణాళిక రూపొందించి భూసార పరీక్షలు నిర్వహించడంలో ప్రభుత్వ యంత్రాంగం చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్,రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వల్లపు ఉపేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అఖిల భారత రైతు సమాఖ్య ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య అధ్యక్షతన వరంగల్ ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో ప్రస్తుతం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలు పరిష్కార మార్గాలు చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కోటిన్నర ఎకరాల్లో సాగు అయ్యే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా విత్తనాలు ఎరువులు సమకూర్చడంలో ప్రభుత్వం విఫలం చెంది నాణ్యతలేని నకిలీ విత్తనాలు మార్కెట్లో చలామణి అవుతున్నాయని రైతాంగం తెలియక మోసపోతున్నారని గత సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6 లక్షల ఎకరాల్లో నాణ్యతలేని విత్తనాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అలాగే రైతుల పంటల పెట్టుబడి కోసం పంట రుణాలను అందించే విధంగా రుణ ప్రణాళికను సైతం ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విత్తన కంపెనీలపై కనీస పర్యవేక్షణ లేదన్నారు.రైతుల భూములను పరిశీలించి భూసార పరీక్షలు కూడా చేయకపోవడం అన్యాయం అన్నారు. రాష్ట్రంలో పది లక్షల మంది రైతులు భూ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఇంతవరకు పరిష్కరించలేదన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు 5 లక్షల ఎక్స్రేషియా ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా పేరుతో కాలం వెలదీస్తూ మార్కెట్లో జరిగే దోపిడిని పట్టించుకోకపోవడం ఆందోళనకరమని ఇలాంటి పరిస్థితిలో ప్రస్తుతం వ్యవసాయ సీజన్లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా జూలై 7న మండల డివిజన్ కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించినట్లు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతులు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలపై కేంద్రీకరించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐకెఎఫ్ రాష్ట్ర సహాయ, కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి, కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య,రాష్ట్ర నాయకులు, కుసుంబ బాబురావు,ఏపూరి సోమన్న,నాగెల్లి కొమురయ్య,కుర్ర రవీందర్ గౌడ్,మారం నర్సింహారెడ్డి,వక్కల కిషన్, ధీరావత్,మోహన్ నాయక్,ఐతం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగకు నిధులు పెంచండి

- **మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి పత్రం.**
- **సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్.**

**ఉప్పల్,జూన్ 23 (ప్రజాక్షేత్రం):**ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని దేవాలయాల్లో ప్రతి ఏటా బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గుడిలకు మంజూరు చేసే నిధులనీ పెంచాలని కోరుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మినిస్టర్ క్వార్టర్స్ లో రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ రీజియన్ గౌరవ అధ్యక్షులుగా ఈ.వి.శ్రీనివాసరావు ఎన్నిక.

**హనుమకొండ,జూన్23, (ప్రజాక్షేత్రం):**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ రీజియన్ ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాసరావు ఎన్నికయ్యారు.సోమవారం సంఘానికి చెందిన వరంగల్ రీజియన్ అధ్యక్షుడు గొలనకొండ వేణు,సెక్రటరీ మాదారపు సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి శ్రీనివాస్,హన్మకొండ డిపో చీఫ్ అడ్వైజర్ బి.ఎన్.చారీ,డిపో సెక్రటరీ విమలాకర్,వరంగల్ 1 డిపో అధ్యక్షుడు దుంపేటి యాదగిరి,సెక్రటరీ పోతరాజు రమేష్ లు కలిసి అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాసరావును ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ రీజియన్ ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అనంతరం శాలువాతో అతన్ని ఘనంగా సన్మానం చేసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆర్టీసీలో పనిచేస్తున్న బీసీ ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమానికి నేను పూర్తిగా అండగా ఉంటానన్నారు. వారికి ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. హైదరాబాద్ లో మంగళవారం జరుగు రాష్ట్ర మహాసభకు సంబంధించిన పోస్టర్లను శ్రీనివాసరావు చే హనుమకొండ లోకల్ డిపో ప్రధాన ద్వారం వద్ద ఆవిష్కరణ చేశారు.



## విశాఖపట్నం జిల్లా పరిషత్ జంక్షన్ నుండి జిల్లా కలెక్టర్ల వారి కార్యాలయంకు "యువత పోరు"భారీ నిరసన

**విశాఖపట్నం,జూన్ 23(ప్రజాక్షేత్రం):**

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ చంద్రబాబు సర్కార్ పై నిరసన గళం..విశాఖ జిల్లా యువజన విభాగం ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా పరిషత్ జంక్షన్ నుండి జిల్లా కలెక్టర్ల వారి కార్యాలయంకు "యువత పోరు" భారీ నిరసన ర్యాలీగా వెళ్లి డి ఆర్ ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు ,విశాఖ పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు ,నియోజకవర్గ సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్ ,మళ్ళ విజయ ప్రసాద్ ,తిప్పల దేవన్ రెడ్డి ,మొల్లి అప్పారావు ,విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర ,శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి,మాజీ శాసన సభ్యులు తైనాల విజయ కుమార్ ,చింతలపూడి వెంకట రామయ్య ,డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,యువజన విభాగం నాయకులు ఉరుకూటి చందు,దొడ్డి కిరణ్, మహ్మద్ ఇమ్రాన్,అంబటి శైలేష్,కొండా రెడ్డి,రాష్ట్ర నాయకులు,రాష్ట్ర మాజీ చైర్మన్లు,కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు,రాష్ట్ర,జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు & సభ్యులు,నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు&నాయకులసీనియర్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# పేదల సొంతింటి కళ నెరవేరుస్తున్నాం

- 69 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు
- నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు
- అదనంగా 1000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం
- పెద్దపల్లి ఎమ్మెల్యే సి.హెచ్ విజయరమణ రావు

**పెద్దపల్లి,జూన్ 23,(ప్రజాక్షేత్రం):** ఇందిరమ్మ రాజ్యంలో పేదలు కోరుకున్న సొంతింటి కళను కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నెరవేరుస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే సి.హెచ్ విజయరమణారావు అన్నారు.పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల, పెద్దబొంకూర్,దస్తగిరిపల్లి గ్రామాల్లో సోమవారం రూ.69 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి,ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణాల పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,పెద్దపల్లి నియోజకవర్గంలో అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు.సంక్షేమం,అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు, నాయకులు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, నూగిల్ల మల్లన్న, బండారి రామ్మూర్తి, దండనవేణి రాజేందర్, కలవేన మహేందర్, కరెంగుల రమేష్, ఆర్కూటి సంతోష్ యాదవ్, పెగడ రమేష్, సరోత్తం రెడ్డి, మిట్టపల్లి శ్రీకాంత్, మిట్టపల్లి కనకయ్య, శ్రీనివాస్ రెడ్డి, కట్కూరి సుధాకర్ రెడ్డి, డా. రమేష్, చెవుల తిరుపతి, సలేంద్ర రాజయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స

**విశాఖపట్నం,జూన్ 23(ప్రజాక్షేత్రం):**

మాజీ సీఎం వైయస్ జగన్‌కు నిబంధనల మేరకు భద్రతను కల్పించడంతో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సత్తెనపల్లిలో జరిగిన ప్రమాదంను దురుద్దేశంతోనే వైయస్ జగన్‌కు ఆపాదించేందుకు ఈ ప్రభుత్వం తెగబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంటే వైయస్ జగన్ కాన్వాయికి ముందు పోలీస్ ఎస్కార్ట్, రోప్ పార్టీని ఏర్పాటు చేయలేదని అంగీకరిస్తారా? భద్రత విషయంలో పూర్తి నిర్లక్ష్యంతో వ్యవహరించామని ఒప్పుకుంటారా అని ప్రశ్నించారు. ఇంకా ఆయనేమన్నారంటే...సత్తెనపల్లి ప్రాంతంలో వైయస్ జగన్ పర్యటించిన నేపథ్యంలో ప్రజలు పెద్ద ఎత్తున ఆయన వెంట నడిచారు. ఈ పర్యటన అయిన మూడు రోజుల తరువాత ఎల్లో మీడియా ఈటీవీ, ఏబీఎన్, టీవీ5లో ఒక విచిత్రమైన ప్రచారం ప్రారంభించారు. ఈ ప్రచారం చూస్తుంటే ఈ రాష్ట్రంలో రాజకీయాలు ఎంతగా దిగజారిపోయాయో అర్థమవుతోంది. ఒక మాజీ సీఎం పర్యటనకు వెడితే ఆయనకు చట్టబద్దంగా ఇవ్వాల్సిన భద్రతను కల్పించకుండా, అడుగడుగునా ఆటంకాలు కల్పించి, తిరిగి అక్కడ జరిగిన దురదృష్టకరమైన సంఘటనను ఆయనకు ఆపాదించడం దారుణం. ఈ ప్రమాదంపై జిల్లా ఎస్పీ వెంటనే వాస్తవాలను వెల్లడించారు. తరువాత ప్రభుత్వ ఒత్తిడితో మూడురోజుల్లో తన మాట మార్చడం చూస్తున్నాం. ప్రభుత్వ కుట్రకు బలం చేకూర్చేలా ఎల్లో మీడియా చానెళ్ళు విష ప్రచారం చేయడం దిక్కుమాలిన రాజకీయం కాదా?

**మాట మార్చాలంటూ జిల్లా ఎస్పీపై ఎవరు ఒత్తిడి చేశారు?**

సత్తెనపల్లిలో సింగయ్య అనే వ్యక్తి దురదృష్టవశాత్తు మృతి చెందాడు. మాజీ సీఎం వైయస జగన్ కాన్వాయితో సంబంధం లేకుండా ముందుగా వెడుతున్న ఒక ప్రైవేటు వాహనం ఢీ కొట్టడం వల్లే సింగయ్య మరణించాడని సాక్షాత్తు జిల్లా ఎస్పీ ప్రకటించారు. మూడు రోజుల తరువాత ఆయన మాటలు ఎందుకు మారాయి? ఎవరి ఒత్తిడితో ఆయన మాటలు మార్చారు? ఈ రెండు సందర్భాల్లో ఎస్పీ మాట్లాడిన మాటలను కూడా ఈ పత్రికా సమావేశంలో అందరికీ వినిపిస్తున్నాం. ఆ దుర్ఘటన జరిగినప్పుడు బాధ్యతతో వైయస్ఆర్‌సీపీ నేతలు ఆయనను తమ వాహనంలో ఆసుపత్రికి తరలించేందుకు ముందుకు వచ్చినా, ఆ సమయంలో అక్కడే వున్న ఎస్ఐ రాజశేఖర్ వారిని వారించారు. 108 వాహనంలోనే సింగయ్యను ఆసుపత్రికి తరలిస్తామని చెప్పి, అంబులెన్స్‌లో ఆసుపత్రికి పంపారు. తరువాత ఆయన మృతి చెందడంతో అందుకు కారణమంటూ సదరు ప్రైవేటు వాహనం డ్రైవర్, యజమానులను పిలిచి వారిపై కేసు నమోదు చేయడంతో పాటు స్టేషన్ బెయిల్ ఇచ్చి వారిని పంపించారు. మూడు రోజుల తరువాత జిల్లా ఎస్పీ మాట మారుస్తూ వైయస్ జగన్‌కు ఈ ఘటనను ఆపాదిస్తూ మాట్లాడటాన్ని ఎలా అర్థం చేసుకోవాలి. ఒక దుర్మార్గమైన ఆలోచనతో, చంద్రబాబు తనకు అలవాటైన గజకర్ణ, గోకర్ణ, టక్కుటమార విద్యలను ప్రయోగించి, దీనిని వివాదంగా మార్చారు. చట్టాలను చేతుల్లోకి తీసుకుని, వ్యవస్థలను భ్రష్టుపట్టించి రెండు రోజులుగా మంత్రులతో విషపు ప్రచారం చేయిస్తున్నారు. దీనివెనుక దురుద్దేశాలు ఉన్నాయి. వైయస్ జగన్ బయటకు వస్తుంటే పెద్ద ఎత్తున ప్రజలు ఆయన వెంట నడుస్తున్నారు. ఆయనను బయటకే రానివ్వకుండా చూడాలనే కుట్రల్లో భాగంగానే ఈ తప్పుడు కేసులు.

**మా హయాంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు పూర్తి భద్రత కల్పించాం**

మాజీ సీఎంకు భద్రత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? గతంలో మాజీ సీఎంగా ఉన్న చంద్రబాబుకు, జనసేన అధ్యక్షుడుగా ఉన్న పవన్ కళ్యాణ్‌కు భద్రత ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించామా? వారు ఎక్కడికీ వెళ్ళవద్దని ఆంక్షలు విధించామా? ప్రజాస్వామిక స్ఫూర్తితోనే వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం పనిచేసింది. నేడు మాజీ సీఎం వైయస్ జగన్‌కు ఎక్కడా భద్రత ఇవ్వడం లేదు. ప్రభుత్వ వాహనం, దానికి ముందు ఎస్కార్ట్ వాహనం, రోడ్‌పార్టీలను పెట్టాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా? సత్తెనపల్లి పర్యటనలో ఇలాంటి ఏ నిబంధననూ ప్రభుత్వం పాటించలేదు. సత్తెనపల్లిలో ప్రమాదం మా వల్లే అంటున్నప్పుడు ఆ సమయంలో ఈ పోలీస్ ఎస్కార్ట్, రోప్ పార్టీలు ఎందుకు కనిపించలేదు? దీనికి ఎవరు బాధ్యత వహించాలి? ఎంత బాధ్యతారహితంగా వైయస్ జగన్ పర్యటన విషయంలో పోలీసులు వ్యవహరించారో అర్థం చేసుకునేందుకు అక్కడి ఫోటోలను కూడా మీడియా ముఖంగా ప్రదర్శిస్తున్నాం. సింగయ్య మరణం గురించి తెలియగానే వైయస్ జగన్ మానవతాదృక్పథంతో స్పందించారు. ఆ కుటుంబానికి వైయస్ఆర్‌సీపీ నేతలు అండగా నిలిచారు. రూ.10 లక్షలు ఆర్థిక సాయంను కూడా అందించారు. బాధ్యతతో వైయస్ఆర్‌సీపీ వ్యవహరించింది. సింగయ్య మా పార్టీ అభిమాని. ఆయన మరణం పార్టీలోని అందరినీ బాధించింది.



**యువతకు న్యాయం జరిగే వరకు పోరాడతాం**

ఈరోజు యువతకు కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రశ్నిస్తూ యువత పోరు పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాం. యువకులు ఈ ప్రభుత్వంపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ అమలు చేసేశామంటూ ఇటీవలే ముఖ్యమంత్రి అతి పెద్ద అబద్దం చెప్పి, దానిపై మాట్లాడితే సహించనంటూ బెదిరించారు. ప్రతిదానిని ఒక ఈవెంట్‌గా మార్చి, పబ్లిసిటీ చేసుకోవడమే చంద్రబాబుకు తెలిసిన పాలన. యువత పోరు సందర్భంగా పల్నాడులో యువకులపై దుర్మార్గంగా లాఠీచార్జీ చేశారు. కేవలం హామీలను అమలు చేయాలని, ఉద్యోగాలు కల్పించాలని కోరడమే వారు చేసిన నేరమా? చంద్రబాబు నిరంకుశంగా పాలన చేస్తున్నారు. ప్రతిపక్షంను భూస్థాపితం చేస్తామని అన్నారు. హామీలపై ప్రశ్నిస్తే, మీరెవరూ అడగడానికి అంటూ బెదిరింపులకు దిగారు. ప్రజల తరుపున గొంతెత్తకపోతే ప్రజలకు అమ్మ ఒడి ఇచ్చేవారా? ఈ ప్రభుత్వ మెడలు వంచి తల్లులకు ఈ సొమ్ము ఇప్పించాం. ఈ సమావేశంలో మాజీ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్, జిల్లా పార్టీ అధ్యక్షుడు కెకె రాజు, మాజీ శాసన సభ్యులు తైనాల విజయ్‌కుమార్ పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన మాజీ ఎంపీపీ చిట్టేడి

**వలిగొండ,జూన్ 23(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముఖ్యఅతిథిగా వచ్చిన మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్ధన్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ జినుకుల దానయ్య,మాజీ ఎంపిటిసి బైకాన్ని ముత్యాలు,సింగల్ విండో డైరెక్టర్ రావుల స్వామి, మచ్చగిరి గుట్ట డైరెక్టర్ బండి రవికుమార్,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బలిదాన్ దివాస్

**కాప్రా,జూన్ 23(ప్రజాక్షేత్రం):**

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు మరియు స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ సంస్మరణ దినం. సోమవారం డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ ఈసీఐఎల్ చౌరస్తా,బి ఎం ఎస్ కార్యాలయంలో వారి చిత్ర పటానికి పువ్వులు వేసి నివాళులు అరిపించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ తన తాత్కాలిక ప్రభుత్వంలో ముఖర్జీకి చోటు కల్పించి పరిశ్రమల మంత్రిత్వశాఖను కేటాయించాడు. సర్దార్ వల్లభభాయి పటేల్, భారత జాతీయ కాంగ్రెసు ఇతర నాయకులచే ముఖర్జీ మంచి గౌరవప్రథమైన వ్యక్తిగా గుర్తింపుపొందాడు. 1949లో నెహ్రూ పాకిస్తాన్ ప్రధానమంత్రి లియాఖత్ అలీ ఖాన్‌తో జరిపిన ఢిల్లీ ఒప్పందం అనంతరం ఏప్రిల్ 6, 1950 న ముఖర్జీ కేంద్ర మంత్రిపదవికి రాజీనామా సమర్పించాడు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అధినేత ఎం.ఎస్.గోల్వార్కర్తో చర్చలు జరిపిన అనంతరం అక్టోబరు 21, 1951న ఢిల్లీలో శ్యాంప్రసాద్ ముఖర్జీ భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించాడు. ఆ పార్టీ సంస్థాపక అధ్యక్షుడిగా ముఖర్జీ వ్యవహరించాడు. నెహ్రూ సోషలిజానికి భిన్నంగా జనసంఘ్ పార్టీ స్వేచ్ఛా మార్కెట్ విధానానికి మద్దతు పలికింది. అంతేకాకుండా దేశం మొత్తానికి హిందువులు, ముస్లిములకు ఒకే విధమైన పౌర స్మృతి ఉండాలని ఉద్ఘాటించింది. గోహత్య, కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370 రాజ్యాంగ ప్రకరణపై కూడా వ్యతిరేకత చూపింది. 1952లో జరిగిన ఎన్నికలలో జనసంఘ్ పార్టీ 3 స్థానాలలో విజయం సాధించగా, అందులో ఒక స్థానం నుంచి ముఖర్జీ విజయం సాధించాడు. డాక్టర్ ఎస్ రావు నగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు మర్రి మోహన్ రెడ్డి, కె. రమేష్ యాదవ్, టి.కృష్ణారెడ్డి, రామసాని కిషోర్ చారి, ఏనుగు సీతారామరెడ్డి, కుంతల కిరణ్ కుమార్, ఎం. వెంకటరమణాచారి. తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఏలూరు జిల్లా రెండవ మహాసభలు 5 6 7 జరిగే మహాసభలు విజయవంతం చెయ్యండి

**ఏలూరు జిల్లా,జూన్ 23 (ప్రజాక్షేత్రం):**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏలూరు జిల్లా రెండవ మహాసభలు జూలై 5 6 7 తేదీలలో చింతలపూడిలో జరుగుతున్న సందర్భంగా వాటిని జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు చింతలపూడి పట్టణంలో షాప్ టు షాప్ కరపత్రాల పంపిణీ నిధి కార్యక్రమాన్ని ఆహ్వాన సంఘం అధ్యక్షుడు మామిళ్ళపల్లి వసంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరు జిల్లా రెండవ మహాసభలు చింతలపూడి పట్నంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని మొదటి రోజు 5000 మందితో ప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ప్రజా సమస్యల కోసం పనిచేస్తున్న కమ్యూనిస్టు పార్టీ మహాసభల జయప్రదానికి చింతలపూడి పట్టణ ప్రజలంతా విరాళాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల గురవయ్య జిల్లా కౌన్సిల్ సభ్యులు పుల్లూరు సోమశేఖర్ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు సహాయ కార్యదర్శి దంతా కృష్ణ తొర్లపాటి రాజు ముల్ల గిరి అలెగ్జాండర్ ముల్ల గిరి లాజరు మోర్తా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



# యువతను క్రీడల్లో ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యం.



**పెద్దకల్వల మాజీ సర్పంచ్ నర్ల పోలురాజు యాదవ్**

**పెద్దపల్లి,జూన్ 23,(ప్రజాక్షేత్రం):** యువతను చెడు మార్గాలకు లోను కాకుండా చదువుతోపాటు క్రీడల్లో ప్రోత్సహించి,ప్రధాన లక్ష్యాలను నెరవేర్చుకోవాలని పెద్దకల్వల మాజీ సర్పంచ్ నర్ల పోలురాజు యాదవ్ తెలిపారు. పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల గ్రామంలో నర్ల పోలురాజు యాదవ్ యొక్క తల్లి నర్ల లక్ష్మి జ్ఞాపకార్థం మేరకు నర్ల పోలురాజు ఆధ్వర్యంలో పెద్దకల్వల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను ఏర్పాటు చేశారు.సోమవారం టోర్నమెంట్ లో గెలిచిన జట్టుకు ప్రథమ బహుమతిగా 5000 రూపాయలు,ద్వితీయ బహుమతిగా 3000 రూపాయల నగదు బహుమతిగా అందించారు. అనంతరం పెద్దకల్వల మాజీ సర్పంచ్ పోలురాజు యాదవ్ మాట్లాడుతూ యువత దేశానికి వెన్నుముక లాంటివారని, చెడు మార్గాలకు లోను కాకుండా, క్రీడల్లో మక్కువ పెంచుకొని ప్రధాన లక్ష్యంగా ఎంచుకొని క్రీడల్లో రాణించాలని సూచించారు.యువత క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని పేర్కొన్నారు.క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న జట్లకు బ్యాట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దకల్వల గ్రామ నాయకులు, యువకులు పాల్గొన్నారు.



# నర్సంపేట పరిధిలో అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలను సీజ్ చేయాలి...

**ఏ.ఐ.ఎఫ్.డీ.ఎస్ , ఏ.ఐ.ఎస్.బి విద్యార్థి సంఘాలు**

**నర్సంపేట,జూన్ 23, (ప్రజాక్షేత్రం):** నర్సంపేట పట్టణంలో ఓంకార్ భవన్ లో సోమవారం రోజు వామపక్ష విద్యార్థి సంఘాలు ఏ.ఐ.ఎఫ్.డీ.ఎస్ ఏ.ఐ.ఎస్.బి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,గడ్డం నాగార్జున లు మాట్లాడుతూ... నర్సంపేట పట్టణ కేంద్రంలోని 25 ప్రైవేటు పాఠశాలలకు పర్మిషన్ ఉంటే , అనధికారికంగా 14 ప్రైవేట్ పాఠశాలలు అందులో ముఖ్యంగా గీతాంజలి స్కూల్, డఫోడిల్స్ హై స్కూల్ , విజ్డమ్ హై స్కూల్, మదర్స్ లాండ్ హై స్కూల్ , కేఎస్ఆర్ శ్రీఅభ్యాస్ హై స్కూల్, ఎస్.పి.ఎస్ హై స్కూల్ తదితరుల స్కూలు అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారని* వారు ఆరోపించారు , నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టా రాజ్యాంగ వివరిస్తున్న కూడా స్థానికంగా ఉన్నటువంటి మండల విద్యాశాఖ అధికారులు చూసి చూడకుండా వదిలేయడం సిగ్గుచేటని వారు అన్నారు , నర్సంపేట పట్టణంలో అనధికారికంగా నడపబడుతున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలపై స్థానిక ఎం.ఈ.ఓ లు విచారణ జరిపించి తక్షణమే వాటిని మూసివేసి, శాఖను తప్పుదోవ పట్టిస్తున్న ఆ స్కూల్ యాజమాన్యాలపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎఫ్.డి .ఎస్. రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస సావిత్రి , ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్. రోహిత్ ,ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు,పోలబోయిన రాజు, ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.



# సొంతింటి కల నెరవేర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది.

**ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు**


**కొండాపూర్,జూన్ 23 (ప్రజాక్షేత్రం):**మండల పరిధిలోని హరిదాస్పూర్ గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు సంగారెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు, తాసిల్దార్ అశోక్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడి కళ నిజమయ్యేలా ఇందిరమ్మ గృహాలను నిర్మించి ఇస్తున్నామని ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో నిరుపేదలైన వారికి ఇందిరమ్మ పక్క గృహాలను నిర్మించి ఇస్తామని దృడ సంకల్పంతో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఆయా దశలలో కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియం చేసుకొని సొంత గృహాలు నిర్మించుకోవాలని సొంతింటి కల నెరవేర్చే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి.అశోక్, ఎంపీడీవో సత్తయ్య, కొండాపూర్ మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, హరిదాస్పూర్ మాజీ సర్పంచ్, పార్టీ జనరల్ సెక్రెటరీ, నర్సింలు,పంచాయతీ శాఖ జిల్లా,మండల అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శి,గ్రామస్తులు పాల్గొన్నారు.



# నాట్లకు నాట్లకు మధ్య కేసీఆర్ రైతుబంధు.. ఓట్లకు ఓట్లకు మధ్య రేవంత్ రెడ్డి రైతు భరోసా

- ముఖ్య కార్యకర్తల సమావేశంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కాంగ్రెస్ పై సెటైర్లు
- హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం
- బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం
- బీఆర్ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డి

**భూపాలపల్లి,జూన్ 23, (ప్రజాక్షేత్రం):**నాటి కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో రైతులు పంటలు పండించుకునేందుకు పెట్టుబడుల కోసం అప్పులు చేయకుండా రైతులను కాపాడేందుకు కేసీఆర్ నాట్లకు నాట్లకు మధ్య రైతుబంధు పథకాన్ని అమలు చేసి, రైతులకు రైతుబంధు నిధులను కేటాయిస్తే..వారు ఎలాంటి అప్పులు చేయకుండా పంటలను సజావుగా పండించుకునే వారని,కానీ..నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతులు ఎక్కడ పోతేనేమి..మేము మాత్రం రైతులు పంటలు వేసుకునే ముందు రైతు భరోసా నిధులను విడుదల చేయమన్నట్లుగా వ్యవహరిస్తూ..ఓట్లు వచ్చినప్పుడు మాత్రమే ఓట్లకు ఓట్లకు మధ్య రైతు భరోసా పథకాన్ని ఇస్తామన్నట్లుగా వ్యవహరిస్తూ..రైతుల ఓట్లను కొల్లగొట్టేందుకు కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ బాగోతాన్ని తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగం మొత్తం క గ్రహిస్తుందని, రాబోయే స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, ఎంపీటీసీలు, జడ్పిటిసి ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని భూపాలపల్లి మాజీ శాసన సభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డిలు తెలిపారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని అమ్మ గార్డెన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డిలు హాజరై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యవహరించాల్సిన శైలిపై వారు బీఆర్ఎస్ దిశానిర్దేశం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపాలని, బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు



సైనికుల్లాగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత 420 హామీలనిచ్చి ప్రజలను మోసగించిందన్నారు. 420 హామీలతో..ఆరు గ్యారంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క పథకాన్ని కూడా సరిగా అమలు చేయలేదని తీవ్రంగా విమర్శించారు. రైతులందరికీ రుణమాఫీ చేయక, రైతు భరోసాను పూర్తిగా అమలు చేయక, ఇచ్చిన హామీలలో ఏ ఒక్క పథకాన్ని ప్రజలకు చేరువ చేయక మోసగించిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు, రైతులు తీవ్ర ఆగ్రహం తో ఉన్నారని, అదేవిధంగా మహిళలకు రూ: 2,500, విద్యార్థినీలకు స్కూటీలు, అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకపోవడం, తులం బంగారం, గ్యాస్ సబ్సిడీ డబ్బులను బ్యాంక్ ఖాతాలలో జమ చేయకపోవడం ఇలా ఎన్నో పథకాల పేరుతో ప్రజలను వేమార్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు మండిపడుతున్నారని, బీఆర్ఎస్ సైనికులు ప్రజా క్షేత్రంలోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూ..అమలు చేయని పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం వచ్చేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మొగుళ్ళపల్లి మాజీ జడ్పీటీసీ జోరుక సదయ్యలు పాల్గొన్నారు.



## ఆర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి,జూన్ 23,(ప్రజాక్షేత్రం):** ఆర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామానికి చెందిన కే.రాజయ్య తమ గ్రామంలో ఉన్న తన భూమిలో నూతన బోర్ వెల్ వేసేందుకు అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,భూగర్భ జలాల అధికారికి రాస్తూ,పరిశీలించి వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ లో మొదలైన రాజీనామాల పర్వం

- ఎమ్మెల్యే పోకడలు నచ్చక..అధికార పార్టీకి రాజీనామా చేసి..బీఆర్ఎస్ లో చేరిన మాజీ సర్పంచ్
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర
- మాజీ సర్పంచ్ బాటలో మరి కొంతమంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు వెల్లడి

**భూపాలపల్లి,జూన్ 23 (ప్రజాక్షేత్రం):**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రాజీనామాల పర్వం మొదలైంది.భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పోకడలు నచ్చక..అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని గుండ్లకర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గూడెపు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి భూపాలపల్లి మాజీ శాసన సభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డిలు ఆహ్వానం పలికారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు ఏండ్లు సైతం పూర్తి కాకముందే అప్పుడే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని భావించిన గూడెపు శ్రీనివాస్ అధికార కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న తీరును విలేకరులకు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో జరుగుతున్న అవినీతి, మండలంలో ఒకే ఒక్కడు రారాజు అన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరు, అధికార కాంగ్రెస్ పార్టీలోని కొంతమంది నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సైతం ఒకే ఒక్క రారాజును పెంచి పోషిస్తున్నాడని, దీంతో మొగుళ్ళపల్లి మండలంలో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, మరికొంతమంది ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికే భూపాలపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు.

## చిత్తాపురం గ్రామంలో విద్యార్థులకు నోటుబుక్స్ పుస్తకాల పంపిణీ

**పి ఆర్ టి యు మండల అధ్యక్షులు విజయానంద్**

**వలిగొండ,జూన్23(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలో ని ప్రాథమిక పాఠశాలలో 20 మంది విద్యార్థులకు, దాత పి ఆర్ టి యు మండల అధ్యక్షులు పసల విజయానంద్ విద్యార్థులకు బ్యాగులు నోటుబుక్కులు పెన్నులు పెన్సిల్లు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ,ముఖ్యఅతిథిగా ఎంఈవో సుంకోజ్ భాస్కర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి విద్యార్థులకు పంపిణీ చేశారు, అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యను అందిస్తున్నారని గ్రామంలోని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల చేరాలని ఈ సందర్భంగా కోరారు అనంతరం దాత విజయ్ ఆనంద్ ను అభినందించారు, కార్యక్రమంలో వెంకటరమణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు అందించాలి

**గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి కోనకంచి వీరభద్రయ్య**

**చివ్వేంల,జూన్ 23(ప్రజాక్షేత్రం):**చివ్వెంల మండలం ఎంపీడీవో సంతోష్ సోమవారం పేదలకి ఇంద్రనీళ్లు అందించాలని గ్రామీణ పేదల సంఘం వినతి పత్రం ఇచ్చారు. అనంతరం గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి కోనకంచి వీరభద్రయ్య,కోడి బండ్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలల్లో ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇస్తామని చెప్పారు, కానీ ఇవ్వకుండా ప్రజల్ని మోసం చేస్తున్నారు.ప్రతి గ్రామంలో కొంత మంది కాంగ్రెస్ కార్యకర్తలకు ఇచ్చి మిగతా ప్రజలను నిరుపేదలను మోసం చేస్తున్నారు. ఇల్లు లేని ప్రతి పేదలను అధికారులతో గుర్తించి ఇవ్వాలి.ప్రతి ఒక్కరికి ఇవ్వాలని గ్రామీణ పేదల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అదేవిధంగా భారత రాజ్యాంగం ప్రకారం పాలకులు ప్రజలకు కూడు గుడ్డ అందించాలని, అది అందించడంలో కూడా అవకతవకలకు పాల్పడుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం సహాయ కార్యదర్శి ఉపుల మల్లయ్య, ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ జిల్లా కార్యదర్శి భాషిపంగు సునీల్,కోడి బండ్లయ్య,వీరబోయిన ఎంకన్న,ఎడ్ల వెంకన్న,అభిమాన వెంకన్న,నల్లగొండ లింగయ్య, గుద్దేటి మధుసూదన్, సిద్దుల వెంకన్న,బొల్లి కొండ వెంకటేష్, కోడి రెక్క సీతారాములు రాములు, నరసయ్య, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి**

**వలిగొండ,జూన్ 23(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం:పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అరూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థలాలలో ఆయన కొబ్బరికాయ కొట్టిభూమి పూజ చేశారు.అనంతరం మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు,బండారు మహిపాల్ రెడ్డి ,కొడితాల కర్ణాకర్,సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల బాలరాజు,పోలపాక నరసింహ,దామర అంజయ్య, మాజీ సర్పంచ్ చెమ్మయ్య, జినుకల మల్లేష్,ఆకుల మత్స్యగిరి,మర్రి ముత్యాలు, పాల సంఘం డైరెక్టర్ బుర్ర శ్రీశైలం, రెబ్బాస్ సత్తయ్య, రెబ్బాస్ నరేష్,జినుకల నాగరాజు,ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు బడుగుల రాజు, పోలేపాక సునీల్,కొప్పుల మదు, జోల సిద్దయ్య, బోగారం ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**39ఏళ్ల తర్వాత ఒకే వేదికపై సమావేశమైన పూర్వ విద్యార్థులు**

**పెద్దపల్లి,జూన్ 23,(ప్రజాక్షేత్రం):** 19861988 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు పెద్దపల్లి ప్రభుత్వ విద్యాలయంలో పది, ఇంటర్ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం నందన గార్డెన్ లో ఆత్మీయ సమ్మేళన సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్వ విద్యార్థులమంతా 39 ఏళ్ల తర్వాత ఒకే చోట వేదికపై సమావేశమై, ఆత్మీయ సమ్మేళన సమావేశం జరుపుకోవటం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు ప్రభాకర్,హన్మాండ్లు, పీఈటీ రాజేశంను ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో గౌరవెల్లి కృష్ణారావు,ఆరెపల్లి వెంకట్రాజం, వేల్పుల సత్యం,లక్ష్మణ్, వేణు, శ్రీనివాస్, రవీందర్, శంకర్, రాజు, బండారి రామ్మూర్తి, అక్కపాక నరేష్, సురేష్, ఆత్రం భుజంగరావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## సిరిగిరి వీరయ్య జ్ఞాపకార్థంగా బీరప్ప ఆలయ నిర్మాణానికి 51,000/రూ విరాళం.

**అందజేసిన బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి.**

**కొండాపూర్,జూన్ 23 (ప్రజాక్షేత్రం):**మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబోతున్న బీరప్ప స్వామి ఆలయ నిర్మాణానికి కీర్తిశేషులు సిరిగిరి వీరయ్య జ్ఞాపకార్థంగా ఆలయ కమిటీ పెద్దలకు తెలంగాణ బిసి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిగిరి కృష్ణమూర్తి 51000/ రూపాయలు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలయ నిర్మాణంతో ప్రజల్లో భక్తిభావం ఏర్పడుతుందన్నారు. అందరూ సన్మార్గంలో నడవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు, గ్రామస్తులు ఉన్నారు.



## మాదక ద్రవ్యాలతో ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

**సిఐ మల్లేష్ యాదవ్**

**రేగొండ,జూన్ 23(ప్రజాక్షేత్రం):**

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసై ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సిఐ మల్లేష్ యాదవ్ అన్నారు. మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్సై సందీప్ కుమార్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ మల్లేష్ యాదవ్ హాజరై పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు చదువు పై దృష్టి పెడితే ఉన్నత శిఖరాలు అధిరోహించి పేదరికాన్ని జయించాలని అన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు సమాచారం తెలిస్తే తమకు వివరాలు అందచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



## సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

**బంగారుపాలెం,జూన్ 23(ప్రజాక్షేత్రం):**

ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షిస్తూ, పాలనలో మార్పులకు నాంది పలుకుతూ విజయవాడలో ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో సోమవారం జరిగిన "సుపరిపాలనకు తొలి అడుగు" కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీలక అంశాలపై తన అభిప్రాయాలు వెల్లడించారు.ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ... గత ఏడాది కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌కు నూతన ఊపు వచ్చిందన్నారు. అభివృద్ధి మరియు సంక్షేమ రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన పథకాలు రాష్ట్ర ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చిందన్నారు.విద్య, వైద్యం,వ్యవసాయం, యువజన సాధికారత వంటి రంగాల్లో చూపిన చొరవ అనతికాలంలోనే ఫలితాలివ్వడం గర్వకారణం అని అన్నారు. ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన 'స్వర్ణాంధ్ర విజన్ - 2047' దిశగా మనం ముందుకు సాగుతున్న విధానం భవిష్యత్తును ఆకారమిచ్చే విధంగా ఉంది," అని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రజల అవసరాలను నేరుగా గుర్తించి, వాటిపై వేగంగా స్పందించే పాలనా తీరును అభినందనీయం అని తెలిపారుమ "ఇది కేవలం సుపరిపాలనకు తొలి అడుగు మాత్రమే కాదు.చంద్రబాబు దూరదృష్టి,నైపుణ్యం రాష్ట్రానికి అతి కీలకమైన మార్గదర్శకం" అని ఆయన పేర్కొన్నారు.





## స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ గా రాచర్ల రాములు నియామకం

**మహబూబాబాద్, జూన్ 23(ప్రజాక్షేత్రం):** బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్ ఆధ్వర్యంలో తాళ్ళపూసపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రాచర్ల రాములు ని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ గా మేడ్చల్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ప్రకటించి నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ బీసీ రాజ్యాధికార సాధన కొరకు దాసు సురేష్ చేస్తున్న పోరాటానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. నా మీద నమ్మకంతో రాష్ట్ర స్థాయి పదవి అప్పజెప్పినందుకు దాసు సురేష్ మరియు సహకరించిన జిల్లా అధ్యక్షులు వీరేందర్, ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మరియు స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్, రాష్ట్ర యువ నాయకులు సాయి కిరణ్ పొడకంటి, శ్రీశైలం, గోపాల్, మహిళ నాయకులు శోభారాణి, భాగ్యలక్ష్మి వివిధ జిల్లాల అధ్యక్ష్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ముఖాముఖీ కార్యక్రమం


**జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల**



**మహబూబాబాద్, జూన్ 23(ప్రజాక్షేత్రం):** వానాకాలం 2025 కి సంబంధించి పంట సాగు కై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా మంగళవారం 24, జూన్ సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైదరాబాద్ నుండి రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని (49) రైతు వేదికలలో పండుగ వాతావరణం లో నిర్వహించేందుకు ప్రతి రైతు వేదిక వద్ద అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు డిఏఓ పేర్కొన్నారు. ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్ గా మండల స్థాయి అధికారులు నియమించి, రైతు వేదికల వద్దకు ప్రజాప్రతినిధులు రైతులు చేరుకునేలా ఆదేశాలు జారీ చేసినట్లు, జిల్లాలో 205789 మంది రైతులకు రైతు భరోసా రూపాయలు 2434570876 డబ్బులు వారి వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల తెలిపారు. కావున జిల్లాలోని రైతులందరూ సంబంధిత రైతు వేదికలలో ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆమె కోరారు.

## డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

**నర్సింహుల పేట జూన్ 23(ప్రజాక్షేత్రం):** డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివాస్ ) సందర్భంగా ఆయన చిత్రపటానికి మండల అధ్యక్షులు సూరబోయిన సతీష్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షుడు సూరబోయిన సతీష్ మాట్లాడుతూ ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ చెలేగా.. నహీ చెలేగా ఈ నినాదం వినగానే మన కళ్ల ముందు కదులుతారు దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన మహా నేత.. దేశంలో జాతీయవాద రాజకీయానికి ఆ మహనీయుని అంకురార్పన ఇవాళ పార్టీ రూపంలో మహావృక్షంగా విస్తరించడం ఈనాడు మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం.. ఆర్టికల్ 370ని రద్దు చేసి జమ్ముకాశ్మీర్ ను దేశంలో సమైక్య భాగంగా గుర్తించాలంటూ ఉద్యమించిన మహానేత ఆయన.. పార్టీ మాతృ సంస్థ భారతీయ జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ (జూన్ 23, 1953) సందర్భంగా ఆ మహనీయునికి నివాళులు అర్పించి గుర్తు చేస్తుకుందాం.. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మేరుగు యాకయ్య మండల ఉపాధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి మహిళా మోర్చా అధ్యక్షురాలు నెలకుర్తి శారద రెడ్డి బూత్ అధ్యక్షులు బానోత్ రమేష్ నన్నే బోయిన ఉమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## నిత్యం ప్రజల సేవలో రాయల్ యూత్ చౌటుప్పల్

**చౌటుప్పల్,జూన్ 23(ప్రజాక్షేత్రం):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని రత్ననగర్ కి చెందిన ఎస్ డి షబ్బీర్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని చౌటుప్పల్ బంగారిగడ్డలోని రాయల్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు వారికి వైద్య ఖర్చుల నిమిత్తం 10,000 రూ. ఆర్థిక సహాయం సోమవారం బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా రాయల్ యూత్ అధ్యక్షులు మహ్మద్ యునుస్ మాట్లాడుతూ..పేద మైనార్టీ వర్గానికి చెందిన ఎస్ డి షబ్బీర్ ఆటో నడుపుతూ జీవనం కోనసాగిస్తూనట్లు తెలిపారు.అనారోగ్య సమస్యతో బాధపడుతున్న కారణంగా అతని అండనిలిచినందుకు రాయల్ యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజులలో పేదవాళ్ళకి ఇలాంటి ఇబ్బంది ఉన్న మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ సమీరుద్దీన్, మహ్మద్ ఇమ్రాన్, సయ్యద్ అమీరుద్దీన్,మహ్మద్ ఇస్మాయిల్,మహ్మద్ హాషమ్ ఖురేషి,మహ్మద్ ఫర్దిన్,మహ్మద్ జానీ,మహ్మద్ అక్బర్,మహ్మద్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.



# 2047కి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ.. ఇదీ మా 'విజన్'

- తెలంగాణ రైజింగ్ పాలసీ డాక్యుమెంట్ రూపకల్పనకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం
- డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆవిష్కరణ
- రూపకల్పన, ప్రణాళికల తయారీకి జాతీయ, అంతర్జాతీయ నిపుణులతో త్వరలో అడ్వైజరీ కమిటీ ఏర్పాటు
- నాలెడ్జ్ పార్ట్‌నర్లుగా నీతి అయోగ్, ఇండియన్ స్కూల్ అఫ్ బిజినెస్
- విజన్ రూపకల్పనలో అన్ని ప్రభుత్వ శాఖలకు భాగస్వామ్యం
- మంత్రివర్గ భేటీ వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం, వాకిటి
- ఆర్ఆర్ఆర్ దక్షిణ అలైన్‌మెంట్‌కు ఓకే
- 'బనకచర్ల'పై చట్టపరంగా, న్యాయపరంగా పోరాటం చేయాలని తీర్మానించిన మంత్రివర్గం
- కాళేశ్వరం కమిషన్‌కు అప్పటి కేబినెట్ భేటీల మినిట్స్ ఇవ్వాలని నిర్ణయం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సుదీర్ఘ భేటీ

'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీ' డాక్యుమెంట్‌ను రూపొందించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ అవతరణ దినోత్సవం సందర్భంగా ఈ విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించాలని నిర్ణయించింది. ఈ మేరకు విజన్ రూపకల్పన, ప్రణాళికల తయారీకి వివిధ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రముఖులు, నిపుణులతో అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయనుంది.

తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు ఈ విజన్ డాక్యుమెంట్‌లో ఉండనున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం 3.40 గంటల నుంచి రాత్రి 9.20 గంటల వరకు సచివాలయంలో సమావేశమైన రాష్ట్ర కేబినెట్.. పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంది. అనంతరం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

**మహిళలు, రైతులు, యువత సంక్షేమానికి ప్రాధాన్యం**

విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో అన్ని శాఖలు, అన్ని విభాగాలు భాగస్వామ్యం పంచుకునేలా చూడాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఆశిస్తున్న వృద్ధి లక్ష్యంగా ఎంచుకునే కార్యక్రమాలు, చేపట్టాల్సిన కార్యాచరణను విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరుస్తారు. విజన్ డాక్యుమెంట్ తయారీకి నీతి అయోగ్‌తో పాటు, ఇండియన్ స్కూల్ అఫ్ బిజినెస్ వంటి సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి నాలెడ్జ్ పార్ట్‌నర్లుగా వ్యవహరిస్తాయి.

కేంద్రం ప్రకటించిన వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా అన్ని రంగాల్లో సుస్థిర సమ్మిళిత అభివృద్ధి, రాష్ట్రంలో మౌలిక సదుపాయాల వృద్ధితో పాటు మహిళలు, రైతులు, యువకుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు పదో వంతు సంపదను అందించే రాష్ట్రంగా తెలంగాణ వృద్ధి సాధించాలనే భారీ లక్ష్యంతో ఈ విజన్‌కు రూపకల్పన చేయాలని అధికారులకు కేబినెట్ దిశా నిర్దేశం చేసింది.

**రైతుల సమక్షంలో సంబరాలు**

రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది వానాకాలం పంటలకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసాను విజయవంతంగా, రికార్డు వేగంతో అందించింది. సీఎం రేవంత్‌రెడ్డి రైతు నేస్తం కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసింది. మిగిలిన రూ.400 కోట్లను మంగళవారం జమ చేయనుంది. కోటీ 49 లక్షల ఎకరాలకు ఈ సాయాన్ని పంపిణీ చేసింది. అతి తక్కువ వ్యవధిలో రాష్ట్రంలోని దాదాపు 71 లక్షల మంది రైతులకు రైతు భరోసా సాయం అందించింది. ఈ ఘనత సాధించిన శుభ సందర్భాన్ని రైతుల సమక్షంలోనే ఉత్సవంగా జరుపుకోవాలని కేబినెట్ నిర్ణయించింది.

సచివాలయం ఎదురుగా రాజీవ్ విగ్రహం వద్ద..

మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద 2 వేల మంది రైతులతో 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించనుంది. సీఎం రేవంత్‌తో పాటు మంత్రివర్గం ఈ కార్యక్రమంలో పాల్గొననుంది. ఇక అన్ని జిల్లాల్లో రైతు వేదికలతో పాటు మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున ర్యాలీలు, సంబరాలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సంబరాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని ఆదేశించింది.

ప్రతి జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి విగ్రహం

రాష్ట్రంలోని ప్రతి జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. అన్ని జిల్లాల్లో డిసెంబర్ 9న ఈ విగ్రహాలను ఆవిష్కరించనున్నారు.

**ఆర్ఆర్ఆర్ దక్షిణ అలైన్‌మెంట్‌కు ఓకే**

హైదరాబాద్ చుట్టూ నిర్మించబోయే రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం అలైన్‌మెంట్ ప్రతిపాదనలకు కేబినెట్ తుది ఆమోదం తెలిపింది. అంతకుముందు ఆర్ అండ్ బీ విభాగం తయారు చేసిన మూడు ప్రతిపాదనలను పరిశీలించింది. అనంతరం చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201 కి.మీ.ల పొడవు ఉండే ఈ అలైన్‌మెంట్‌కు ఆమోదం తెలిపింది.



జూలై మొదటి వారంలో సీఎల్పీ సమావేశం

తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలిగించేలా ఏపీ తలపెట్టిన గోదావరి -బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును చట్టపరంగా, న్యాయపరంగా అడ్డుకునేందుకు అన్ని చర్యలు చేపట్టాలని, అన్ని వేదికలను ఉపయోగించుకోవాలని కేబినెట్ తీర్మానించింది. ఒక చుక్క గోదావరి జలాలను కూడా నష్టపోకుండా చిత్తశుద్ధితో పోరాడాలని నిర్ణయించింది.

2016లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో 400 టీఎంసీల గోదావరి జలాలను తరలించాలని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదించగా, దాని ఆధారంగానే బనకచర్ల ప్రాజెక్టును ఏపీ రూపొందించిందని మంత్రివర్గం పేర్కొంది. ఈ విషయాన్ని మరిచిపోయిన బీఆర్ఎస్ నేతలు తమ ప్రభుత్వంపై అబద్ధాలతో గోబెల్స్ ప్రచారం చేస్తున్నారంటూ ధ్వజమెత్తింది.

ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు ఇప్పటివరకు తీసుకున్న చర్యలను వివరించడంతో పాటు భవిష్యత్ కార్యాచరణను సిద్ధంచేసేందుకు జూలై మొదటి వారంలో సీఎల్పీ సమావేశం నిర్వహించనుంది. ప్రాజెక్టుపై పూర్తి వివరాలతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని నిర్ణయించింది.

**విభజన వివాదాలపై మళ్లీ చర్చలు**

రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న అంశాల్లో ఇంకా అపరిష్కృతంగా ఉండిపోయిన అంశాలపై రెండు తెలుగు రాష్ట్రాల అధికారుల కమిటీల ఆధ్వర్యంలో మళ్లీ సమావేశాలను పునరుద్ధరించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ మేరకు ఏపీకి లేఖ రాయనుంది.

**'కాళేశ్వరం' సమాచారాన్ని కమిషన్‌కు ఇవ్వనున్న సర్కార్**

కాళేశ్వరం ప్రాజెక్టులోని బరాజ్‌ల నిర్మాణానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా తెలియజేయాలనుకున్నా, సమాచారం ఇవ్వాలనుకున్నా ఈ నెల 30 లోగా ఇవ్వాలని జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ రాసిన లేఖపై మంత్రివర్గం చర్చించింది. ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న సమాచారాన్ని గడువులోగా కమిషన్‌కు అందజేయాలని నిర్ణయించింది.

సీఎస్ ఆధ్వర్యంలో సీనియర్ అధికారులకు ఈ బాధ్యత అప్పగించింది. మంత్రివర్గ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలకు మేరకే బరాజ్‌లను నిర్మించినట్టు కమిషన్ ఎదుట విచారణకు హాజరైన సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్, ఈటల రాజేందర్ వాంగ్మూలం ఇచ్చారు.

నాటి మంత్రి హరీశ్ అధ్యక్షతన ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం బరాజ్‌ల నిర్మాణంపై నిపుణుల కమిటీ సిఫారసులను ఆమోదించిన తర్వాతే మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని ఈటల, హరీశ్‌రావు కమిషన్‌కు వివరించారు.

ఈ నేపథ్యంలో మంత్రివర్గ ఉపసంఘంతో పాటు మంత్రివర్గ సమావేశాల్లో అలాంటి నిర్ణయాలు ఏమీ జరగలేదని రుజువు చేసేందుకు గాను వాటికి సంబంధించిన మినిట్స్ కాపీలను కమిషన్‌కు ప్రభుత్వం అందించనుంది.

**తెలంగాణ స్పోర్ట్స్ పాలసీకి ఆమోదం**

రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు క్రీడా ప్రమాణాలను పెంపొందించి 2036 ఒలంపిక్స్‌లో తెలంగాణ సత్తాను చాటాలనే ఉద్దేశంతో రూపొందించిన తెలంగాణ స్పోర్ట్స్ పాలసీని కేబినెట్ ఆమోదించింది.

**మంత్రివర్గ నిర్ణయాలపై త్రైమాసిక సమీక్ష**

పరిపాలన సంస్కరణల్లో భాగంగా ఇకపై ప్రతి నెలా రెండుసార్లు మంత్రివర్గ సమావేశాలు నిర్వహించనుంది. మంత్రివర్గ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల అమలులో పురోగతిని సమీక్షించడానికి త్రైమాసిక సమావేశాలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

**మున్సిపాలిటీలుగా ఇంద్రేశం, జిన్నారం**

సంగారెడ్డి జిల్లాలోని ఇంద్రేశం, జిన్నారంను కొత్త మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో పాటు ఇస్నాపూర్ మున్సిపాలిటీని అప్ గ్రేడ్ చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన మున్సిపాలిటీల్లో కమిషనర్లతో పాటు వివిధ విభాగాల్లో 316 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది.

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నోరి దత్తాత్రేయుడు**

పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ క్యాన్సర్ చికిత్స నిపుణులు నోరి దత్తాత్రేయుడిని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించాలని మంత్రివర్గం

## మా యోగేశ్వర కాలనికి న్యాయం చేయండి

- 200 కుటుంబాలపైగా నివాసం.
- పట్టించుకోని అధికారులు.
- కాలనీవాసులని భయపెడుతూ సంఘ భవనం నిర్మాణం.
- నిర్మాణ పనులను తక్షణమే ఆపివేయాలని డిమాండ్.
- కాలనీ ప్రెసిడెంట్ ఎర్రయాదయ్య.

**ఆర్మూర్,జూన్ 23(ప్రజాక్షేత్రం):** ఆర్మూర్ పట్టణంలో యోగేశ్వర కాలని అన్యాయం జరుగుతుందని కాలనీ ప్రెసిడెంట్ యాదయ్య సోమవారం ప్రెస్ క్లబ్ భవనం మీడియా సమావేశం లో అన్నారు. వార్డు నెంబర్:25 లో విధి నెంబర్ 3,కాలని గల 200 మందికి పైగా పిల్లపాపలతో నివసిస్తున్నాము.గీత నర్సింగ్ హస్పిటల్ వెనుక ఉన్న 5 శాతం భూమి యందు మున్సిపల్ సిలింగ్ ల్యాండ్ బైలాస్ చట్టానికి విరుద్ధంగా టిపిఓ/కమీషనర్ అనుమతి లేకుండ మాలా వారు కాలని వాసులను భయపెడుతు నిర్మాణం చేస్తున్నారు.మా కాలనిలో మాల వారు లేకున్న మాజీ సంఘం అంటు సంఘ భవనము నిర్మాణము చేస్తున్నారు అని పేర్కొన్నారు. 5 శాతం భూమిలో చిన్న పిల్లల మిని పార్క్ కోసం గతంలో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఈ కాలనికి వచ్చి ఉద్యనవనం శాఖ వారిని మరియు మునిసిపల్ కమీషనర్ లకు మిని చిన్న పిల్లల పార్క్ కోసం కావలసిన ఏర్పాట్లు చేయమని ఆదేశించినారు.ఈ స్థలంలో మాలావారు అడ్డుకుంటు సంఘం పేరుతో మా కాలని యందు భవనమును దౌర్జన్యంగా కడుతున్నారు అని అన్నారు. నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేసి మా కాలనీ వాసులకు న్యాయం చేయాలన్నారు.యాదయ్య ఇంటి ముందు ఉన్న బోరు బావిలో రాళ్ళురప్పలు వేసి నీళ్ళు రాకుండ బోరును డ్యామేజి చేసి కరెంటు మీటరు వైర్లు కట్ చేసి,వాటర్ పంపును కూల్చివేసినారు.వీరందరు వచ్చి ఇబ్బంది పెద్దు టార్చర్ చేస్తున్నారు. ఆ స్థలం అక్రమంగా ఆక్రమించుకొని,అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టి,అంబేద్కర్ గారిని అవమానిస్తున్నారని అన్నారు.దౌర్జన్యంగా అర్ధరాత్రి బోరు బావి పక్కనే బోరు వేశారు.మున్సిపల్ టి.పి.ఓ.కు అదే రాత్రి ఫోన్ ద్వారా చెప్పడం జరిగిందన్నారు.వారి నుండి ఎలాంటి స్పందన ఇంతవరకు రాలేదు అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మీడియా ద్వారా అధికారులను కోరుతూ అక్రమ కట్టడాలను తక్షణమే ఆపి వేసి కాలని వాసుకలు న్యాయం చేయగలరని అన్నారు.






## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

**చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీమ్ భరత్**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 23(ప్రజాక్షేత్రం):** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని నరేండ్లగూడ, దామరపల్లి, షాబాద్ లోని అంబేద్కర్ కాలనీలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులకు చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేల భీమ్ భరత్, నియామక పత్రాలు ఇచ్చి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్కీం ద్వారా అర్హులైన నిరుపేదలందరికీ సొంత ఇల్లు కట్టుకునేందుకు ఐదు లక్షల ఆర్థిక సాయం అందిస్తామన్నారు, వచ్చే ఆర్థిక సంవత్సరానికి గాను ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 కేటాయించిందన్నారు, కాగా మొదటి దశలో సొంత జాగా ఉన్న వారికి ఇండ్లు కేటాయిస్తుందన్నారు, మొదటి విడతలో సొంత జాగా ఉన్న వారికి ఇళ్లను కేటాయించింది ప్రభుత్వం వచ్చే విడత నుంచి ఇంటి స్థలం లేని వారికి ప్లాట్ మంజూరు చేసి ఐదు లక్షలతో ఇల్లు నిర్మించనుందన్నారు, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ వర్గాల కు చెందిన వారికి అదనంగా 5 లక్షల సాయం అందించనున్నట్లు తెలిపారు. అంటే బీసీ, మైనారిటీ, వర్గాలకు ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల సహాయం వారికి అదనంగా లక్ష సాయం అందించినట్లు తెలిపారు, అంటే బిసి మైనార్టీ వర్గాలకు ఇంటి నిర్మాణ కోసం ఐదు లక్షలు అందిస్తుంటే ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షల సాయం అందించినట్లు తెలిపారు, బడుగు బలహీన వర్గాల కూ అండగా నిలిచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలను ఈ వాగ్దానం చేసింది, ఇందిరమ్మ ఇండ్లనే స్కీం ద్వారా ఇల్లు కట్టుకునేందుకు ఎస్టీలకు 6 లక్షలు, ఇతరులకు ఐదు లక్షలు, సాయంగా అందిస్తామన్నారు, ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను మహిళల పేరు మీద అందించినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది, మహిళలు సంతోషంగా ఉంటే రాష్ట్రం బాగునట్లే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సరదా నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, డైరెక్టర్ శ్రీరామ్ రెడ్డి, షాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పామేనా నరసింహులు, చెన్నయ్య, షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్,చేవెళ్ల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంటా రెడ్డి, మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వరూప, వైస్ ప్రెసిడెంట్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR.
Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330